Reg N M 757.

శ్రీ

# అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక,

అష్టావధాని, జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాఁడుతాలూకా, జానపాడు.

సంపు 3. | 1911 సం॥ డిశంబరు. | సంచిక 12.

విషయములు.



చందానిర్ణయము సంవత్సరమునకు.

| | | | |
|---|---|---|---|
| ప్రధానపోషకులకు | రు 25—0—0 | సహాయులకు | రు 5—0—0 |
| పోషకులకు | ,, 10—0—0 | చందాదారులకు | ,, 2—0—0 |

చంద్రికాముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur
and Published at Janapadu, by the Editor Ashtavadhani Janapati Pattabhirama Sastry.

1911.

ఈసంవత్సరము చందాయిచ్చిన—

స హా యు లు

1 సూరిదేవర సుబ్బానాయుడుగారు, తుమ్మపూడి.

2 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు

3 పిరాట్ల సీతాకాంతముగారు, చింతపల్లి.

4 పిరాట్ల సత్యనారాయణరావుగారు, చింతపల్లి.

5 కొప్పరాజు గురుచంద్రశేఖరరావుగారు, ఫారెస్టుగార్డు, మేళ్ళవాగు.

6 రామసింగుగారు, నెల్లుట్ల

7 ఏలేశ్వరం వెంకటసుబ్బారావుగారు, వకీలు, సిద్దిపేట.

8 కంచర్ల లక్ష్మయ్యగారు, ఫారెస్టుగార్డు, పాపయ్యపాలెం.

9 వెలుగూరి పిచ్చయ్యగారు, పెదకొదమగుండ్ల.

10 గోరంట్లపున్నయ్యగారు, వుప్పలపాడు.

11 వుప్పలపాటి వెంకటసుబ్బయ్యగారు, కరణం, వుప్పలపాడు.

12 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.

13 సైదుఖాసింసాహెబుగారు, ఫారెస్టుగార్డు, చింతపల్లి

14 రాజశేఖరుని లక్ష్మీనారాయణగారు, కరణం, చిట్యాల.

15 ముప్పాళ్లవైశ్యులు

16 ఘడియారం వెంకటశివశాస్త్రిగారు, సంగంజాగర్లమూడి.

17 కలవలపల్లిరంగయ్యశాస్త్రిగారు, భాస్కరాచార్యులు, యేలూరు

ఇవ్వవలసినవారు—

18 బూదరాజు వెంకటసుబ్బయ్యగారు, కరణం, స్వర్ణ.

19 తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.

20 మెదరు శేషారావుదేశముఖుగారు, నల్లబల్లి.

21 కర్లపాలెం నరసింహంగారు, ఫారెస్టుసూపరవైజరు, పాపయ్యపాలెం.

కుప్పా శంకరశాస్త్రిగారు, చివలూరు.

శ్రీమత్

# అభినవసరస్వతి.

ఇదిమాసమున కొకసారి ప్రచురింపఁబడును.

సంపుటము 3. { విరోధికృ॥ పుష్యమాసము } సంచిక ౧౨

—— ౦. ——

## శ్రీజార్జిచక్రవర్తి పట్టాభిషేకమహోత్సవ పంచరత్నములు

సీ॥ శ్రీదమై తగ జనాహ్లాదమై వినతహృత్ఖేదమై యధిక వినోదమగుచు
నెంచనై నుతులు గావించనై బుధ లేగుదెంచనై భూమి నేలించనగుచు
నందమై యానందకందమై యుతరాజబృందమై యొక పెండ్లిచందమగుచు
మాన్యమై మిళితరాట్సైన్యమై ప్రత్యూహశూన్యమై మహీనసామాన్యమగుచు

గీ॥ జార్జిచక్రవర్తిసామ్రాజ్యపట్టాభిషేకమయ్యె మిగుల శ్రేయమగుచు
స్వర్గదేహియయినయట్టి మేరీ రాజ్ఞి యంకమున వసించి యలరుచుండ॥

ధృవకోకిల। సకలసద్గుణసంయుతుండగు జార్జి రాజగుచుండఁగా
నిఁకమ ఱేమికొఱంతగల్గెడు నీసు స్వజనాళికిన్
ప్రకటితస్వమయూఖుఁడై రవి ప్రాగ్దిశం గనుపట్టువో
వికసితంబులు కాకయుండునె వేగఁ బంకజకోశముల్॥ 2

సీ॥ త్వత్పితామహి సేయఁ దమిఁ దసంకటిఁ బాసిజనము శాల్యన్నముం దినఁగఁగల్గెఁ
ద్వత్పితామహి సేయఁ దత్తత్కళల్ నేర్చి ప్రజ నాగరికతచేఁ బరఁగఁగల్గెఁ
ద్వత్పితామహి సేయఁ దా స్వస్థచిత్తయై యుండియూ నిర్భీతినుండఁగల్గెఁ
ద్వత్పితామహి సేయ ధర సర్వజనమును గాశిరామేశ్వరాల్ గాంచఁగల్గెఁ

గీ॥ ద్వత్పితామహి చూపిన తత్పథములె విస్తరిలఁజేసి త్వత్పిత వినుతిఁబడసె
నాపథంబులె హెచ్చారోగ్గులట్లు చేసి సద్యశంబందుమో జార్జిచక్రవర్తి !॥ 3

ఉ॥ ధర్మపథానువర్తియయి తత్పరతన్ నిను బ్రోచుపద్ధతిన్
ధర్మతనూభవున్ మిగిలి తా విలసిల్లెడు జార్జి యొట్టిస

తత్కర్మముమున్నె నర్చితివొ తత్సుకృతంబున నంతికంబునన్
శర్మమువృద్ధికాఁదొడఁగె సంతసమందుమి యుండియూ సతీ!॥ 4

ఉ॥ అర్జునబాహువీర్యమున సాహసదోహలుఁడై చు నెంతయో
నిర్జితభీకరారియయి నిర్జరవర్యులు నా ననంగ వే
యార్జనసేసి నూతనములౌ బలుదేశము లెన్నియేని శ్రీ
జార్జినృపాలశేఖరుఁడు సర్వమహీవలయంబు నేలుఁగన్॥ 5

ఉ॥ బంగరుభూషణంబులును బల్విలఁగల్గినరత్నపుంజముల్
తుంగహయేభయానములుఁ దోరపుఁగానుక వెట్టిలేక యి
బ్భంగి సమస్తభూమికని బట్టముగట్టెడివేళ నీకుఁ బం
పంగఁగడంగితిం గొనుము పద్యమయంబులు పంచరత్నముల్॥ 6

# విజ్ఞాపన

కం॥ దుష్టవిరోధకృద్బమ । యిష్టంబునఁగూడియుండు నెల్లగ కెవిమో
జెష్టవిరోధములల్లుచు।స్పష్టము చేసితి త్వదాఖ్య సార్థకముగుటన్॥

సీ॥ బ్రహ్మవిద్వేషంబుపాదుకొల్పిజగానఁ గూళలఁబైకిఁగేఁ గోఁతీవు
ధరణీశులకుఁబగల్దాపియుత్తరభూమి హెచ్చుయుద్ధములు చేయించితీవు
కవులకుఁగలహముల్ కల్పించిగుంటూరఁ బెద్దకల్లోలంబు నెట్టితీవు
విద్వాంసులకురుషల్ వెంచియాత్మలలోనఁ దెగనివాదములలోఁదింపితీవు
వైదికనియోగులకుఁ గొల్పివైమనస్య।మల్లరుల్ చేయ మొదలిడి తెల్లయెడల
నీవిరోధకృద్బమా! యొకతేవయ్యు।నెన్నియేనివిరోధముల్ పన్నితివిగ॥

ఉ॥ వైదికపక్షపాతమున వాస్తవమున్విడి నే నియోగుల
న్నాదని యేమొవ్యాసములు నాదగు పేపరులోన వ్రాతునన్
వాదొకడిప్డువచ్చెపడె వచ్చినవచ్చును గాక నాకుఁ ద
ద్భేదములేదులేదనుచుఁ దెల్పుచునుంటిఁ బ్రమాణపూర్తిగన్॥

సీ॥ పక్షపాతము నాకుఁ బాండిత్యమునఁగాని యేనాఁడు వైదికునెడలలేదు
క్రోధేక్షణము నాకు గుణహీనుపైఁగాని యన్యశాఖీయునియందు లేదు
శత్రుభావము నాకసత్యాత్మునెడఁగాని తదితరునందొకింతయును లేదు
సఖ్యమెల్లెడ నాకు సరసులకడఁగాని రసహీనులగువారి దెసను లేదు
ఊలుకు నాకిపు డపవాదనుండికాని।యీడ్చుకొనిపోవు యమునుండియేను లేదు।
యేలనాపయిఁ బక్షికఁడితఁడటన్న।దోసఁగుమోపెదరోనియోగిసఖులార!

క॥ దేవబ్రాహ్మణులను మఱి। దేవాంగులు పెట్టికొన్న తెలియని పేరోఁ
గేవలబ్రాహ్మణులగుచు మీ। కీవిషయమునందు శంక యేటికి మిత్రుల్॥

తే॥ రహిని వల్లూరులక్ష్మీనారాయణాఖ్యు। వలదురథకారులను వేదపాఠకుంటిఁ
గశులిప్పిప్పుడెవ్వఁడేఁ గాని యిద్ది। వత్సరత్రయిముండియే వ్రాయుచుంటి॥

కం॥ కొప్పరపువారు కానీ। యప్పకుపువారు కాని యన్యుని గానన్
జెప్పుచు నీయనికతమునఁ దప్పెన్। బ్రకటించుచుంట తద్వ్యాసములన్॥

ఉ॥ ఎవ్వరికాని వ్యాసములని చ్చెడిపట్టున సంతికంబు నా
దవ్వులఁ జేయుటొప్పికొన దస్తురిపూర్వమెఱింగియున్న చో
నెవ్విధినైన సమ్మతమె యిర్వుర నొక్కరు నాకుఁ జుట్టమై
త్రవ్వి యొసంగ రింకొకరు త్రివ్వి యొసంగక యుండ రింతెనూ॥

కం॥ వెలనాఁడుం దెలగాణ్యము వలెఁ। గలిగెన్ ధర నియోగి వైదిక భేదం
బలఘు మహులార! యేటికిఁ। గలహము మనలో నమునకు గనుఁగొనుఁడీరల్॥

ఉ॥ ఈయుపవాద వేసినను నెంతయు దూరగుఁ జేసినంత నే
కాయముఁ బాసిపోదునను కాతరతంబడి కాదు కాని నేఁ
బాయని స్నేహభావమున బాల్యమునుండి చరించుచుండియున్
హేయము గాను పీడుట దియేల యటంచును విన్నవించితిన్॥

తే॥ పూర్వమున నేరచించిన పుస్తకముల యందుఁ గలపద్యములనిందుఁ బొందుపఱతు
వానిఁ గాంచ నియోగులపైన నాకుఁ। గలది స్నేహమొ యీర్ష్యయో తెలియుమీకు॥

కం॥ కొప్పరపువారు జాబొక। డెప్పుడో యనుపంగ వెంట నే పత్రికలోఁ
దప్పక వేయనె యతెమును। మెప్పుగ నే చూ నియోగిమిత్రములారా॥

కం॥ విస్తరమేల నియోగియె కస్తురిశివశంకరాఖ్యకవి ప్రకటించెన్
బ్రస్తుత పుఁగవుల వ్యాసము। దుస్తాత్పర్యనిగ నన్ను దూరకుఁడింకన్॥।

## వాసంతికాపరిణయము· *1902*

సీ॥ తన మొగానజనింపఁగ నెకాంచి ముఖకాంతి యొసఁగఁదానల్పమునొక్క వేయి
తోఁబుట్టువుల తెల్వితులలేని దని మెచ్చియొక వేయి వైదికులొసఁగఁ బిదప
సచివులరై మాకు తుమ నేలుఁడని చెప్పి క్షత్రియులొక వేయి సరవినీయ
మహినసాన్యలు మీరు మాజోలి రాకుఁడం చూరుజులొక వేయియొసఁగ జడిసి

గీ॥ పన్నులెక్కవగొనక కాపాడుఁడనుచు। నొసఁగ నాలవజాతివారొక్క వేయి
తామునొక వేయియెటుల నూదగగడించి। వెలసిరిధరాస్థలిని నాఱువేలవారు॥

## ఒకయుత్తరము. 1906

ఆ॥ ఇంచుకంత హెచ్చుకేఁగంగఁదలఁచిన। వీరమాఖ్యబుధవితతికట
"వైదికప్రధానివాహినిఁ జెడఁగొట్టె"। ననునియోగివాక్యమన్యథగునె.

# చెన్నకృష్ణచారిత్రము. *1904*

ఉ॥ అందునియోగులందఱును సత్యసులోకచరిత్రులిందిరా,
సుందరసంస్తుతులం దమవిశుద్ధమనంబులనుంచువారు సం
క్రందనతుల్యవైభవులు గట్టిరు చంద్రసమానసద్యశుల్
మందరధీరు లందమున మన్మథుపోఁచపడంమవారలుల్॥

సీ॥ ఉపమింపవీరలనురువిక్రమంబున ఘనవిక్రమార్కుఁడేకాక యెవరు
సరిపోలవీరికివిరివిదానంబున రాధేయుఁడేకాక రాజులెవరు
అనుకరింపఁగవీరినాలోచనలయందు సురమంత్రియేకాక మూఁడవెవరు
బూగడింపవీరికోసరిగలేఖనవిద్యఁ జిత్రగుప్తుఁడేకాక క్షితినిసెవరు॥
గీ॥ రిపులబింకమడంచెడికీర్తియందు। విజయుఁడేకాకసరియింక వీరికెవ్వ
రన జమీందారులై మంత్రులై పొగడ్త। కలిగి వెలసిరియీనియోగులుకరంబు॥

చ॥ ఇనుఁడుదయించి పస్నాతులయి హెచ్చుగఁదీరిచియూర్ధ్వపుండ్రముల్
మనుజపముల్ పొనర్చి పలుమాఱులు సల్పుచుఁబంచయజ్ఞముల్
ఘనతరమై నకీరితిని గాంచఁగనెంచిరి బ్రహ్మవంశమం
దునజనియించినందుకొగి దొడ్డనియోగులు భూస్థలంబునన్॥

సీ॥ వెదకలేమెయ్యూరఁ జదువకవేదముల్ స్మృత్యర్థశూన్యతమసలువారిఁ
జూడంగఁబడరెందు శోధింపకేశాస్త్రి మలఘుపాండితిలేకయలరువారు
లలిఁగానరారెందు లక్షణజ్ఞులుగాక తగుకైత నేర్వకతనరువారు
వసియింపరెయ్యూర వ్యవహారశూన్యతఁ బగవారికిన్ లొగ్గివగచువారు॥
గీ॥ రహినినివసింపరెయ్యూర రాజకీయ। కలలనేర్వక మూఢతకలుగువార
లీనియోగులతెగలోన నేమిచెప్పుదు। శ్రీలఁదులఁదూఁగుపలనాఁటిసీమమహిమ॥

సీ॥ చదివివేదంబులు స్మార్తులైయుంటకుఁ బిన్నెలికరణాలె పెద్దసాక్షి
శాస్త్రముల్ శోధించి సాహితిఁగనుటకు రసఁబ్రసిద్ధుఁడుమూర్తిరాజెసాక్షి
లక్షణంబులెఱింగి లలిఁగైతఁజెప్పుచుంట కల్లమార్జమపాడె యలఘుసాక్షి,
వ్యవహారదక్షులై పగఱసాధించుట కొగి పల్లవోలాది యూళ్ళెసాక్షి॥

గీ॥ రాజకీయకలహ మేర్పరచ జాలుటకును, దమ్ముతమ్ముల గోడాదియున్ శ్రీబలద్దొడ్డసాక్షి
గాఁగ గుంటూరుజిల్లాకు ఘనయశంబుఁ దెచ్చి పట్టాభిసీతారామ దేశభక్తు॥

# తిరుపతి వెంకటేశ్వర కవులు

ఆహా! కష్టించి గురుకులవాస మొనర్చి పాణినీయవ్యాకృతిపవిత్రమయిన యమృతవిద్య నభ్యసించి యుభయభాషానిరాఘాట సాహిత్యముతోఁబాటు బహువిధ చిత్రావధాన సహితానవద్యహృద్యసద్యశ్శత ఘంటకవన రచనాధురంధరులై యనేకసలక్షణ ప్రబంధ నాటకాది సద్గ్రంథనిర్మాతృశిరోమణులయి వివిధ విద్వత్సభారంగాభంగ విజయసుభగంభావుకులయి యాంధ్రదేశంబున నేకవీరులయి విరాజిల్లుచున్న శ్రీ తిరుపతి వేంకటేశ్వరులకును గొంకతిచే గర్వోపసంహారనీతిబోధలు! వేదాంతోపదేశములు!! ఔర! ఏమి కాలకర్మము!

దైవమిచ్చినమాత్రపుజ్ఞానముతోఁ గొప్పవరపుహారు శతావధానులమని బయలు దేరి వారెత్తోవను వారుపోవుచుండఁగా మధ్యఁగొందఱు కలహాశనులు వారిని తిరుపతి వెంకటేశ్వరులను నొక్కచోఁ జేర్చి యతఁడు పక్షపాతి గౌరవసూచనముకొఱకు యనునట్లు వారిసన్నిధిని వీరికాసనమిచ్చుటయు న్యాయమునుబట్టి విద్యావిషయమునమాత్రము మాతో, సమానముగా వారికాసనము (సీటు) నీయఁగూడదని తిరుపతి వెంకటేశ్వరులన్నందుపయిని వారును నీరును గలసి యాతిరుపతి వెంకటేశ్వరులను నానావిధముల ధషించుచుండుటయు దానికిఁ దాళములు వేయుచుఁ గొందఱు ప్రముఖులమనిపించుకొనువారే తమ విద్యాతారతమ్య వివేకత్వము నొకమూలఁద్రోసి కేవలగతానుగతిక సేవ్యములయిన పక్షపాతాదులనే పురస్కరించుకొని తిరుపతి వెంకటేశ్వరులు సభారంగమున వారినిట్లు తృణీకరింపరాదనియు నెవరియంతటివారు వారనియు నిత్యాదినీతివాక్యములు వ్రాయుచుండుటయు నందునకాక వికుంజరులట్టి సబబులు చెప్పుట యన్యాయమోయని వారికి వారికి వంగివంగి సలాములు చేయుచు విన్నపము లంపుకొనుటయుఁ జూడ నీ ప్రాంతముల సత్పాండిత్యప్రాభవమునకు దిక్కు లేకుండఁ బోయినదనుట కావంతయు సందేహము లేదు.

ఏపత్రికలోఁ జూచినను యదార్థవాదులే! న్యాయవాదులే! గర్వముకూడదనువారే! స్వాతిశయము వలదనువారే! నీతులవ్యాగిగఁ గురిసిపోవుచున్న వికల్పా! అబ్బ! ఈ నీతు లెవ్వరికి రావు? ఇవి యొకరి కుపదేశించుపట్టుల లోకసామాన్యము లేయయిపోయినవి అయినను ఇంతటి మహాపరాధము వీరేమి చేసిరి చెప్పుమా? కొప్పరపువారు విద్యాసభారంగమునఁ దమతో సమానగౌరవమును బొందుట కహుకాలుగారనుటయా? మేలు!

ఇదియొకతప్పుగా విద్యాస్వాతంత్ర్యాభిలాషులెవ్వరును ఎంచఁజాలరు. ఏమనఁగా, మల్లులెట్లు పరమల్లుల బలాధిక్యమున కంగీకరింపరో యట్లే విద్యామల్లులుగూడ విద్యావిషయము వచ్చినప్పుడుమాత్రము పరుల నిర్వ్యాజప్రజ్ఞలనే యంగీకరింపరు. అట్టియెడ సామాన్యప్రజ్ఞ నంగీకరింతురా? మధ్యస్థులగువారే వారివారి తారతమ్యములను గనిపెట్టి యథార్హగౌరవము లీయవలసియుండెను అట్లు జరుగనప్పుడు వారే కలుగఁజేసికొని తమ తారతమ్యములను దెల్పుకొనవలెను అట్లుగాక, వారు నూరకొని వీరునూరకొన్నచో నిఁకసద్విద్యాపరిశ్రమయొక్క తారతమ్య మెట్లుగమనింపఁబడును?

ఈసాత్త్వికనీతు లుపదేశించుసాధువులు ఇట్టిసంగతులలో నాత్మదృష్టాంతము లిచ్చుకొన్నచో లెస్సగఁదెలియఁగలదు.

కష్టపడి గురుకులవాసముచేసి యథాధ్యయన బ్రహ్మచర్యములాచరించి యఫ్ యే, బి, యే, పరీక్షలనిచ్చి యనేకములయిన లాగ్రంథములు చదివి యహా-ధాటితో ధర్మశాస్త్రచర్చానిబద్ధమయిన న్యాయవాదము చేయునొకప్లీడరుగారు, పొట్టచించినను ఇంగ్లీషుముక్కలేక తెలుఁగైననుబూర్తిగానెఱుఁగక "లా" యన నేమియో తెలియక కాలకర్మవశమునఁబట్టువడిన శ్రుతపాండిత్యమునుబట్టి గంటకు వందలకొలఁది యథార్థములేని బండయుక్తులను బ్రయోగించి వాదించునొక చెట్టుక్రిందివకీలు తనతోఁగోర్టులో సమముగా గౌరవింపఁబడునప్పుడాతనిఁ జూచి యెట్లుసహింపఁగలరో యూహింతురుగాక.

ఎంతోచాతుర్యముగ, యుక్తియుక్తముగ రసపోషణముగ సలక్షణముగ ద్వంద్వార్థముగ సహజవేగముతో గర్భోపసంహారాదివ్యాసములువ్రాయు నొకపత్రికావిలేఖకుఁడుగారు, ఇవెవ్వియును జేతగాక ఊరక యేవోపోడిమాటలను అనేకాపభ్రంశములతో గంటకు దస్త్రాలకొలఁది బరకగలడను నంతమాత్రమున నొకనిందెచ్చి తనతో సమునిజేసి కూరుచుండఁబెట్టినప్పుడెట్లు కొఱకొఱలాడునో యోచింత్రుగాక.

ఒకభాగ్యశాలిగారు వివాహాదులయందుఁగాని యన్యత్రగాని సామాన్యజనుల పంక్తియందుఁ దాముగూరుచుండక రాజబంధుపంక్తియని "కేటాయింపు" గా వేఱొకపంక్తి తీర్పించుకొని తమతో సమానులయిన రాజబంధువులతోడనే కూరుచున్నప్పుడు సామాన్యజనుల నాపంక్తిలోఁ గూరుచుండఁబెట్టిన నెంత యాగ్రహమువచ్చునో పరిశీలింత్రుగాక.

ఇట్లేపరిషత్తువారును ఆత్మదృష్టాంతముల నిచ్చుకొందురేని సుశిక్షితవిద్యాబలధౌరేయులయిన తిరుపతి వెంకటేశ్వరులకు శ్రుతపాండిత్యముచేఁ గేవలమును బామరజనమాత్రరంజకంబయిన యాశుకవిత్వ కవచంబొండు దొడిగికొనివచ్చిన యొకరు తమతో సమగౌరవము నొందునప్పుడు వారితల యెంతకంటగించునో తెలియఁగలదు,

అనేకులు తమకుఁ దెలిసినది స్వల్పమయినను దమకన్న ననేకగుణముల మిన్నలయిన వారినే గడ్డిపరకవలెఁ దిరస్కరించుచుందురు. అట్టిసంగతిలో సంపూర్ణ విద్యాబలదర్పితులయి రెండువైపులను వాడిగల్గి చికిలిచేసిన కత్తులనఁ జెల్లు తిరుపతి వేంకటేశ్వరులు తమకన్న ననేకగుణములఁ బిన్నలయిన కొప్పరపువారిని విద్యాసభారంగమునఁ దమతో సమాన గౌరవమునఁ జూడదగదనుట తప్పయినదా? వారుకష్టించిచేసిన విద్యాపరిశ్రమ యంతమాత్రపుటధికారమునకైన నోఁచుకొనలేదా?

ఎవ్వరినేని తిరస్కరించఁగూడదనుట। సామాన్యధర్మమే. కాని, యొక్కొక్కప్పుడు విశేషధర్మముచో॥ నట్లు తటస్థించకమానునా?

ఉద్యోగస్థులనుజూడుఁడు ఎవ్వరికైనను ఉన్నతోద్యోగమిచ్చినప్పుడు అంతకంటె నెక్కువ (క్వాలిఫికేషన్సు) గుణములుగలవారు ఆయుద్యోగమాతని కీయఁకూడదనియు నతనికన్నఁ దనకెక్కువ గుణములున్నవిగనుక ఆగౌరవము తనకేయిప్పించవలెననియుఁ దగవులాడుదురు అప్పుడీ యుపనిషన్మతమవలంబింతురా? ఇట్టి వేదాంతమవలంబించుటయే ప్రధానముగునెడల సభలును విద్వత్ప్రకటనములును గౌరవములును ఆశించక తపమాచరించుకొనుచుఁ గూరుచుండుట లెస్స. అవి కావలసివచ్చినప్పుడు తారతమ్యగౌరవములును వెంబడినే కావలసియుండెను ఇప్పటిజమీందారులు కొందఱు విద్వత్సంభావనలిచ్చుపట్టుల నీయుపనిషన్మతమవలంబించి సమముగా సంభావనలిప్పించరాదా? ఒక్కరికి రు1116లు మరియొకరికివట్టి రు116లు నీయనేల? కావునఁ దారతమ్యము గమనించితీరవలెను. తిరుపతి వేంకటేశ్వరులు సత్యముపలికిరి “మాకున్న ప్రజ్ఞలు వారికిలేవు గనుక వారిప్పట్టున మాతోసమముగాఁ బండితాసనమును స్వీకరింపఁదగ” దనిరి ఆసంగతి సత్యమోకాదో విజ్ఞులు తాముప్రత్యేకముగ సభఁజేయించినిర్ధారణము చేయలేకపోయినారా? అట్టితారతమ్యపరీక్షణసభ కెవ్వరుగారో వచ్చియెవ్వరుడీల్పడుదురో వారినప్పుడే నిరసింపవచ్చునుగా! పత్రికలలో నీసడించివ్రాయవచ్చునుగా!

గుంటూరుపుర వాసులెవ్వరిదౌర్బల్యమునకు రహస్యముగ వెఱచిరో యీసభఁజేయింపరైరి. అట్లుజరిగినచో యింతమంది క్రొత్తలశ్రమలేకుండ నపుడే తెలిసిపోవును అట్టిభాగ్యమెప్పటికైనఁ గలుగునా అదిగాక మనవారుకొందఱు జెప్పినట్లు గౌరవాభిమాన నిర్వాహణమే యక్కఱలేనియెడలఁ గొప్పరపుశర్మగారు సభవారందఱితోఁబాటు నేప్రక్కనో కూరుచుండక ప్రస్తుతావధానులతోఁబాటు సమానముగఁ గూరుచుండనుంకించిరి, దెందుకొఱకు? స్వగౌరవప్రకటనకొఱకు. తరువాతఁ దిరుపతి వేంకటేశ్వరులట్లు వారిని గూరుచుండరాదనుట యెందుకొఱకు? తమ నిరుపమానవిద్వత్కవిపట్టగౌరవము నిల్పుకొనుటకొఱకు. తరువాత వారిని మీరు మీసములు దీయించెదమని రణోన్ముఖులగుట యెందుకొఱకు? స్వగౌరవము నిల్పుకొనుటకొఱకు. కొందఱప్పుడు కొప్పరపుశర్మ

గారిని ముందుఁ గూర్చుండఁబెట్టుటయును ఇప్పటికిని ముందునకుఁ దేఁజూచుచుండుటయు నెందుకొఱకు? స్వజాతిగౌరవముకొఱకు. వేయు నేల? యుక్తిప్రయుక్తులను బ్రయోగించుచు నిట్లు గంభీరవ్యాసములు వ్రాయుచుండుట యెందుకొఱకు? ఒకరికన్న నొకరు మిన్నలన్న గౌరవముకొఱకే కావున నట్టిగౌరవము కుంఠితమగుచున్నప్పుడు మనశ్శాంతి మంత్రములు పాఱవు.

కొప్పవరపువారు స్వశాఖవారని గౌరవము మనకున్నప్పుడు మనయిండ్లకు వచ్చినప్పుడెగువపీటలును దిగువపీటలును వేయుదుముగాక సంబంధబాంధవ్యములు నెరపుకొందుముగాక. అంతియకాని యాశుసుకారమును బురస్కరించుకొని విద్వత్ప్రకాండుల నీసడించవచ్చునా?

ఇంతవఱకు వ్రాసినంతలోఁ గొప్పవరపువారి నెంతయుగణించుట లేనట్లు కనఁబడుచున్న యది కాని, సత్యముగా మాయభిప్రాయమది కాదు విద్వత్కవిప్రకాండులగు తిరుపతి వెంకటేశ్వరుల ద్వారమున వీరినిట్లు తగ్గించవలసివచ్చినది గాని లేనిచో, దేనియందలియసాధ్యతచే యతి కుదిరినఁ బ్రాసకుదురకయుఁ బ్రాసకుదిరినగణముకుదురకయు తొంబది తొమ్మదినిఘంటువులు ముందువేసికొని పెద్దపెద్ద కవులమనిపించుకొనువారే యొక్కపద్యము వ్రాయునప్పటికి మూడుముంతలనీళ్ళు ద్రాగి, గ్రుడ్లు మిణుకరించుచుందురో యట్టిపద్యకవిత్వము గంగాప్రవాహమట్లు అశ్రమముగా నాశుధారను వర్షించునట్టి శ్రీ కొప్పవరపుగవిసోదరులు దేవతాసమానులనుట కావంతయు సందేహములేదు. మఱికందఱకును వారు పూజ్యాతిపూజ్యులే కాని, తిరుపతి వెంకటేశ్వరులకొక్కయడుగు వెనుకనే యుండకతప్పదు ఏమనఁగా వీరికున్న యాంధ్రాశుకవిత వారికినిసహజధాటితోఁ గలిగియుండుటగాక విశేషించి విద్వత్ప్రజ్ఞలెక్కువై యున్నందున వారికి వీరిలక్ష్యములేదు అదిగాక సత్కావ్యరచనము చేసినప్పుడె కవియనఁదగినది. కొప్పవరపువారొక్క గ్రంథమునైనఁ బ్రకటించలేదు. తిరుపతి వెంకటేశ్వరులు పంచమవేదమును దృశ్యప్రబంధమొనరించి యాంధ్రదేశమునకు మహోపకారమొనర్చిరి మఱియు నెన్నెనిసత్ప్రబంధములను రచించిరి. వారొక్కవేళ, నొక్కొక్క శాస్త్రమునఁ బరమావధిప్రజ్ఞలుగల మహాపండితకుంజరముల కొక్కింతజంకిన జంకుదురేమోకాని తక్కినవారికి దుర్నిరీక్ష్యులు. మనము నాలుగుముక్కలు వ్రాయఁగల్గుదుముగదాయని యేమేమో వ్రాసినంత మాత్రమున వారితేజము కొఱఁతపడునది కాదు. ఎంతవ్రాసినను ఇంతే. పరమార్థక మొక్కటివినుండు.

చ॥ పనిగొని పంతగించి ఘనపాతపరంపర లొక్కపెట్టు మే
దిని పడి వీవఁ దైలమయదీపిక లారినఁ గాక యో
ఘనఘన కాంతి విస్ఫురదభంగ ధగద్ధగధాళధళ్య స
న్మణిమయనిత్యనిర్వికృతి మంగళదీపిక లారిపోవునే॥

(ఇట్లు
సుదర్శని)

కం॥ అంగనకుచకుంభంబుల । సంగతమై మౌక్తికత్రిసరము లెసఁగెన్
రంగద్గాంగేయాచల । శృంగనటత్త్రిపథగాఝరిత్రయలీలన్॥ 53

మ॥ కమలోద్యత్కరపుష్కరాగ్రసరణింగన్పట్టి హేమైయనం
తమణీవిస్ఫుటకంకటగ్రహణకృత్యం బంత సద్రత్నచా
రుకాంచీవరమధ్యదేశ మెసఁగెన్ శ్రీమంతముల్ కోటిసం
భ్రమములన్ సారసవర్ణనీయపదసీమన్ మించె నందద్గతిన్॥ 54

కం॥ ఈగతిశృంగారంబులు । వాగతిశయరీతిఁబూని వనజాస్యమనో
రాగవశావేగదశా । యోగవిశాలాత్మపరిణయోత్సవకాంక్షన్॥ 55

కం॥ ఉన్నతటి నటఁ దటాలున । నున్నతరిపుదమనుఁ డంబుజోదరుఁ డత్యా
సన్నసుముహూర్తవార్తా । సన్నవదానందవాద్యసంభ్రమ మెసఁగన్॥ 56

కం॥ కుందనవమాలికలఁదగు । కుందనపుం బెండ్లిచవికెఁ గూర్చుండినచోన్
జందనగంధులపుష్పహార । చందనఫలకుసుమతతు లొసఁగిదీవింపన్॥ 57

తే॥ అనునయముతోడ గరుడవాహనున కపుడు । గమకమున నూర్ధ్వశిరసం బెదమక మెసఁగ
సముఖమున నిల్చినఖకోరకములతోను । సిరులుదళుకొత్తసిక విచ్చి కురులు దువ్వి॥ 58

మ॥ పరఁగెన్ శౌరిశిరోరుహంబులు ద్విరేఫఖ్యాతి నెంతేమనో
హరవత్పాణిసరోరుహంబులు ద్విరేఫాకారతన్ మించె ని
త్తఱి స్నేహోప్తిఘటింపనొప్పగు మరందస్ఫూర్తిగానంచుఁ బె
న్నెఱులం గమ్మనినూనె చిల్క శిరసం బెంగాంత శ్రీకామికిన్॥ 59

తే॥ చంపకామోదమూర్ఛితచంచరీక । తతికి శైత్యోపచారంబు తగ నొనర్చు
పగిది నా కేశవుని కేశపంక్తి నంత । నబ్జముఖియొత్తు గంధంపు టటకలిడియె॥ 60

సీ॥ సకలతీర్థాస్పదచరణనారాయణునకుఁ బుణ్యనదీజలస్నానమనుచు
మహిఁబటాంతరము లేని హిరణ్యపటునకుఁ బటుతరాచ్ఛదుకూలపటములనుచు
గంధవతీభోగకళలఁజొక్కెడు దివ్యగంధమూర్తికి సారగంధమనుచు
నహిభూషణస్తుత్యానర్ఘ్యకౌస్తుభవిభూషణునకు రత్నభూషణములనుచు

గీ॥ సఖులు గంధోదకములమజ్జనముఁదీర్చి । చలువలందించి ఘనసారచర్చఁ గూర్చి
లలితబహుభూషణములనలంకరించి । రపుడు జగదేకవంద్యునకలఘుగతుల॥ 61

వ॥ ఆ సమయంబున 62

తే॥ మనసిజుఁడుకొన్ని శరములు మొనలుదీర్చి। నట్టికరసానఁబడఁద్రోచెననఁగ నినుఁడు
గ్రొంకెమటికొన్ని మెఱుఁగుదీర్చుటకునిడిన। మించునునుసానయననుదయించెవిధుఁడు 63

కం॥ అయ్యెడలగ్నమునికటం। బయ్యెననుచుఁదెలుపునంతసద్ధిపిలువరా
జయ్యనయ్యనఘుఁడునాఁడి। నెయ్యముగనుక్రంతముదమునిగుడవెడలుచోఁ 64

సీ॥ వేత్రభృద్విద్రుమవేత్రదీప్తులమించె నగణితకరదీపికాయతార్చి
యగణితకరదీపికాయతార్చులమీఱెఁబృథుసువర్ణచ్ఛత్రరేణుకాంతి
పృథుసువర్ణచ్ఛత్రరేణుకాంతినెసంగెఁదతకేతనాగ్రరత్నప్రకాశ
తతకేతనాగ్రరత్నప్రకాశనిగుడ్చె గగనగంగాహైమకంజరోచి॥

గీ॥ పూర్ణచేతోమయంబయ్యెభూనభోంత। రంబులప్పుడునిఖిలసురప్రముఖులు
సుముఖులైతమయనిమిషత్వముఫలించె। ననుచునివ్వెఱపడిచూచిరద్భుతముగ 65

తే॥ కంతనాదార్భటులనుపకంఠసీమఁ। గంచుకులుస్వామి! హెచ్చరికంచుఁదెల్ప
గారగా సెలుమోయసగౌరవమున। జగహజారంబునకువచ్చెజగతివిభుఁడు 66

ఉ॥ సౌరకిరీటసంకషణజన్య హిరణ్యరజంబు చాఁహరో
ద్గారిమరుద్గతిన్ నిగిడి గాఢతరధ్వజవాతధూతమై
భూరిదిగంతరంబులు నభోంతరమంతయునిండెఁదత్క్రియన్
వారిజసంభవాండము సువర్ణమయంబని లోకులెంచఁగన్ 67

సీ॥ భుజగులయెడఁద్రొక్కుపొంకాన నాలీఢచరణాబ్జుఁడై జంగచాఁచినిలిచి।
పద్మభవాండముల్ బంతులాడెడిపోల్కి రాజత్కరప్రసారణమొనర్చి
కలుషతూలంబులఁగంచుమించుగరువ్వునావటంబున నెక్కులాన్పుదీర్చి
యమృతకుంభస్పర్శనైనశుభ్రతయునాఁదగు ముఖరుచి నిండుజిగిహరించి

గీ॥ యరుణస్ఫృణిదీప్యమానదివ్యాంగుఁడగుచు। బ్రోలనాయతమై సుపర్ణుండునిలువఁ
గనకశృంగాధిరూఢమేఘుంబపోలె। వేడ్కనారోహణమొనర్చె విజయసఖుఁడు॥ 69

కం॥ ఖేటకశయహాటకమయ। ఖేటకచయమువుడుమగుడగిరికొనియెజగ
న్నాటకనిగమాటకఖగ। మోటకమకుటాగ్రమునఁ నగోచరమహిమన్॥ 69

క॥ గొడుగులునడచప్పరములు। పడగలుబడిబడిగనుభయపార్శ్వంబులరా
నెడనెడఁబూవులవానలు। జడిగొనగుడిగొనెడివాద్యసంభ్రమమెసఁగన్ 70

తే॥ పరఁగు నేమఁగంబాళిల వైషమాము। లలఘునుని వెంటఁబోరుక లంగఁదొడఁగ
వివిధగతులనువార్షిక వేళ నడచు। జలదపంక్తులుగర్జించు చందమునర 71

సీ॥ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక! వేదవేదాంత వేద్య! బ్రహ్మాదివంద్య!
దేవదేవోత్తమ! దేవతాసార్వభౌమ! పురాణపురుషోత్తమ! పరమాత్మ!
శరణాగతార్తరక్షణ! సర్వజీవదయాపర! కోటిసూర్యప్రకాశ!
యాపన్నివారణ! హరి! భక్తవత్సల! ప్రహ్లాదవరద! గోపాలతిలక!॥

గీ॥ బంధమోచన! శ్రీసతీప్రాణనాథ! దీనమందార! పరవాసుదేవ! నుమ్ము
నరసి యేప్రొద్దు రక్షింపు మనుచు! సకలజనులు మ్రొక్కి హరిజయజయశబ్దమొసఁగ॥ 72

సీ॥ అమరగంధర్వగానము స్వరానందమై యది స్వరానందమా టద్భుతంబె
పరఁగ మృదంగశబ్దము సముత్తాలమై యది సముత్తాలమా టరయ నరుదె
తగ నప్సరసల నర్తనము గోచరలీల నది యగోచరలీలఁ బొదలఁదగదె
తనరె విద్యాధర స్తవము భాషాప్రౌఢి నదియె భాషాప్రౌఢి నలరఁ జనదె

గీ॥ యనుచుఁ జూపఱవొగడంగ నమితపటహ। శంఖకాహళ డిండిమ ఝర్ఝరాది
వాద్యరభసంబు లెసఁగ దివ్యమణివిపణి। నవజలదమూర్తి వేంచేయు నవసరమున॥ 73

వ॥ అట్టి నీలమేఘశ్యాము నెదుటఁ బర్జన్యాది దేవతలు పరఁగించు తోలకరి మెఱుపులో యనఁ గాంచనపాంచాలికలం బోని చంచలాక్షులు కరాంచలముల హాటకమయంబులగు వేటుపావడలు నిగిడింపఁ దదీయోత్సవసందర్శనకుతూహలులై బారులుదీరి సేవించు బలాహకపంక్తులో యన నుభయపార్శ్వంబులం బొదలు ధవళచామరంబులు డంబు మీఱ సేవార్ధసమాగత ద్వాదశాదిత్యుల చందంబునఁ గుందనపు సురటులు సందడింపఁ దదామోదపులకిత ద్వాదశార్క సహస్రకరమండలంబు లపరిమితంబులై మిన్నందెనో యన నాకాశబాణంబులు గగనంబునం బఱవ శరణాగతవారణాపన్నివారణ త్వరాసముజ్ఝిత తదీయపదగ్రస్తజలగ్రహ శిరచ్ఛేదనక్రియాపరిభ్రమదవక్రప్రయోగ చక్రపరాక్రమంబు హరి మ్రోలనభినయించు పోలికఁ జక్రవారబాణంబులు విజృంభణంబులై సంభ్రమింపఁ దన్మహామహిమంబు తగిలి చూచు ఖేచరకువలయాక్షుల కనుదనుకలు ప్రసరించు వడువున యంత్రంబులఁ గలువపూవులు జలజలరాల బర్హిర్ముఖుల చేఁ బ్రతిదినంబుఁ బావనంబు చేయంబడుటఁ జేసి తన్ముఖతాపంబు సహింపనోపక తపింపు మహికిఁ జనుదెంచిన చంద్రకిరణంబులో యన నిరుగడలఁ జంద్రజ్యోతులు

వెలయఁ గుంకుమరసంబులఁ బంకజముఖులాడు వసంతమహోత్సవంబున నిండారఁ
బూచిన కనకచంపకశాఖల వైఖరిని వరుసఁగొని బిఱుసులు మెఱుపు నెఱపఁగొడిఁగొని
పలుగడల నెడతెగక నిగిడించు బహువిధకౌతుకాగ్ని యంత్రచిత్రంబులకు విచిత్రం
బునంది బృందారకులు కృశానునకొసంగిన చామరంబులన వింజామరంబులు కోపుదీ
ఱుగింపుల నెలవుమిగిలి కైపుఁ జూపఁ జూపరచిత్తంబులకుఁ దగుల్పఁబచుటకు మరుని
మెఱుఁగుమ్మలు తమకు హస్తగతమ్ములై యున్నవని తెలుపుసొలపునఁ గనకపుండరీ
కకాండంబులంబోని బంగరుకోలలు కేలంబూని మోహనాంగుల పౌరశృంగారంబు
లు నెఱపుచుఁ గోలాటలాడ విరించి సృజనకన్న నితనిసృజన విస్మయంబైతోఁచెనని
విశ్వజనంబులు పొగడ విచిత్రానర్ఘ్యచిరత్న భూషణంబులు వివిధాంబరంబులు
వీలసత్కర్పూర కాశ్మీర కస్తూరికాది గంధసారముఖ పరిమళ ద్రవ్యంబులు
వినోదకరభూషలు కుసుమసద్ధామంబులు విమలమణిమయంబులగు హారిహణంబుల విలా
సవతులచే విష్వక్సేనుండు విబుధవరపురస్సరంబుగా సపారంబులగుకోరికలు నడ
పింప లక్ష్మీరమణునకు రోహిణి క్షేమకారిణిగావునఁ దారాబలంబు సమగ్రంబై
యున్నయది యని చూపువైపున సువాసినులు సువర్ణపాత్రికల సేసలు దేర ఇట్లివా
జ్మానసగోచరంబగు మహావైభవంబున సకలజనులకుఁ బ్రసన్నుండై కోరికలు నడపింపన
నవరంబులు నాలుగు హస్తంబులఁ బ్రసాదింపుచు వందారుమందారుండగు నిందిరావి
భుండయ్యానెయ్యాన రత్నాకరనగరంబు చేరంజని కక్ష్యాంతరంబులు గడచి మందిరాం
గణంబున గరుడావతరణంబు జేసి నిధిపతి సమర్పించిన నిర్మలపాదుకలు మెట్టి నిక
టంబున నవరసంబు నిరీక్షించుచుఁ జంద్రశేఖరునికై దండఁబూని యెడనెడ మయూ
రగమన షడ్జస్వరంబుతో ధవళంబులు పాడుచు నీరాజనంబులొసంగఁ గంచుకవతు లె
సంగ సంగీతమేళంబులతో శుద్ధాంతంబునకరిగి కురంగటముక్తామయకాయమాన దేదీ
ప్యమానంబగు కల్యాణవేది నింద్రాణియిడు చింతామణిభద్రపీఠంబున వసియించు నెడ

కం॥ కన్యావరణము శుభవా।క్యన్యాయముఁ జేసి హర్షకరవిజయశ్రీ
కన్యాజీవితసాధున।కన్యాకారహితునకు నజానుమతమునన్॥ 75

సీ॥ వినతాతనూజాసనున కాసనము తీర్థపాదున కర్ఘ్యపాద్యాదివిధులు
స్థిరసుధామధురభాషికి మధుపర్కంబు హైమాంబరునకుఁ బీతాంబరంబు
దివ్యసౌరభ్యమూర్తికి గంధలేపంబు కుసుమాస్త్రగురునకుఁ గుసుమసరము
అనఘకౌస్తుభభూషణునకు భూషణములు తేజోమయునకు నీరాజనంబు

గీ॥ అనుచు నాసోదరసమున ననుమకోర్కె । యుక్తవిధుల నుగడు భక్తియుక్తచిత్తుఁ
డగుచుఁ బూజింప నుతిచేసి నగుచు నపుడు । నాకరమణార్చితునసురత్నాకరుండు 76

కం॥ సరసముగ పద్మరాగము । తెరయెత్తి రమయగు గానదీగురు నెదుటన్
సరసముగ పద్మరాగము । తెరయెత్తిన దిటుల ననుచుఁ దెల్పెడిభంగిన్॥ 77

కం॥ తోడుత నెపెండ్లిసూఁతును । దోడుకరమ్మనుడుఁ గడఁకతో నాసిరిచే
దోడఁ సుధానిధి ప్రోడలు । సోడుక రానరిగి యతికుతూహలలీలన్॥ 78

చం॥ నుతుల భవాజభావులు మనోహరరాగవిశుద్ధవర్ణసం
గతి ధవళంబుఁ బాడుకలకంఠులు మాధవలీలలాస్య చి
త్రతఁగొని యాత్మ సాత్మకరరాజితమైనదుకూల మిందిరా
సతికి ముసుంగుదీర్చి సరసస్థితి చంద్రుఁడుఁ దోడితేరఁగన్॥ 79

సీ॥ సీరశరత్కాలసితవారివాహ పరీత సౌదామినీరేఖయనఁగ
వియదాపగాక్షీరవీచికాచ్ఛాదితదీప్తసౌవర్ణ పద్మినియనంగ
సైంధవప్రాలేయసైందవావృతసమంచితరత్నసాల భంజికయనంగఁ
గమనీయ హిమవాలుకాపరాగచ్ఛన్న లలితవాసంతికాలతికయనఁగఁ॥

గీ॥ బొసఁగఁ దెలిజీబుముసుఁగుతో నొసగి చెలులు । బొదవి నడిపింపముక్కలిమదవికాస
మమరపిభవంబు చేరమా భ్రమరవేణి । మెఱుఁగులీనెడు తెరఁజొరనరుగుటయును॥ 80

కం॥ దేవమునిగణములప్పుడు । "దేవింవాచమజనయత దేవా" యనుచున్
దీవింప శరధియాజ్ఞ । దేవిందగ ధారవోసె దేవిగహరికిన్॥ 81

చం॥ సురలుముహూర్తవేళ యనుచుం దెరదీయ శిరఁబులం దతి
త్వర గుడజీరకంబులిడి దంపతు లింపునదృష్టిగూర్చి చూ
చిరి యితరేతరాస్యసరసీరుహముల్ తదుదారసౌరభ
స్ఫురితగతాగతభ్రమణశోభితషట్పదలీలఁ దెల్పుచున్॥ 82

చం॥ మురిపెముతో సువాసినులు ముత్తైపుసేసప్రాలు నైడిప
శ్శైరములఁ దేర హస్తయుగళిన్ వడిముంచి శిరంబులన్ వధూ
వరులునునించి రొండొరులు వర్ణితకల్పలతా సురద్రుమో
గ్ర రయ గళత్తదీయకళికానికరంబుల సొంపునింపుచున్॥ 83

క॥ వలరాజువిజయశంఖము। వలనుగఁ బూజించు లీలవనరాశిసుతా
గళమున మణిరాజిత మం। గళసూత్రముఁ గట్టె శౌరి ఘనహర్షమునన్॥ 84

సీ॥ దీనులయాపదల్ దీర్పఁగట్టినకంకణములు నా శుభకంకణములుఁగట్టి
తముఁగొల్చువారికిఁ దలఁపులన్నియుఁ గొంగుముళ్లు నాఁదగు కొంగుముళ్లు నొసఁగి
కృపనాశ్రితాళికి నిడుతఱుత్వ్రిశవనాపథంబు నా లాజహోమంబొనర్చి
సప్తర్షులకు ముక్తిసోపానములుచూపు రీతి సప్తపదానుభూతి నెఱపి॥

గీ॥ యుచితగతినిట్లు వైవాహికోత్సవములఁ। జతురహంబులు దంపతుల్ సలుపునంత
ననురవరులకు బహువిధాన్నాదికమిడి। వేడ్కనందఁజేకిసుధాబ్ధివిందుచేసె॥ 85

తే॥ చెలఁగి దీనుల దానదీనులుగఁ జేసి। వలయు జీవనములొసంగి వార్ధియప్పు
"దాత్మవత్సర్వభూతాని" యనెడిపల్కు। తథ్యముగఁ జేసె నగణితోదారమహిమ। 86

తే॥ నెరయఁబళుపైతనందుజనించినట్టి। కామధేనువుమ్రానుగాఁగన్న కల్ప।
తరువుశిలపైఁబొడమినచింతామణియును। దాతలఁటయబ్ధిదాతలదాతగాఁడె॥ 87

క॥ అనిపొగడునట్టియర్థుల। వనధి కృతార్థులుగఁ జేసి వనజాలయకున్
ఘనమణిభూషణరథవా। హనదాసీదాసతతులనరణ మొసంగెన్ 88

సీ॥ అంబరమణిశోభితంబులై జిగిమించు నంబరమణిశోభితంబులగుచుఁ
దారావళిప్రదీప్తంబులై చెలువొందు తారావళిప్రదీప్తంబులగుచు
వరసువర్ణవితానభరములై పొగడొందు వరసువర్ణవితానభరములగుచు
ఘనసారగంధయుక్తంబులై వాసించు ఘనసారగంధయుక్తంబులగుచు॥

గీ॥ (శివి) బాలప్రవాళలతావిరచిత। పేటికలశోభితద్రవ్యపేటికలును
నుచితగతి నరణం(బిచ్చె)నుచితసంవి। ధానముదలిర్పనమృతనిధానమపుడు 89

చ॥ అసదృశలీలవిద్రుమలతాత్యధికోదవనప్రశస్తిచే
నొసఁగి విరాజమానసరసిస్థపదార్థసమృద్ధిచేత ను
ల్లసిలి సుగంధసారరుచులం బొగడొందు ఘనాంతవస్త్రియుల్
వసువునకిచ్చెఁగొన్ని నయపద్ధతి (గొన్నిఁటినిచ్చెధా)తకున్॥ 90

క॥ సముచితగతినిటులవికా। సముఁ జెందిగృహప్రవేశసంభ్రమపరులై
తమకించు దంపతులఁ జి। త్తములరదీవించి ప్రేమఁదనయకు ననిచెన్॥ 91

సీ॥ అనుకూలగతిమించఁ బ్రాణనాయకరత్న హృదయంగమగుణాప్తి నొసఁగవమ్మ
చతురాళివర్గంబు సమ్మదంబునఁ బొంగ సుమనోవికాసంబుఁ జూపవమ్మ

సదనప్రతిష్ఠిత(సత్సంతతుల)సుధాసేచనదృష్టి బోషించవమ్మ
యాచకవితతు లుద్యత్ఫలప్రాప్తజీవనమనోరథులుగాఁ దనుపవమ్మ॥
గీ॥ తల్లిబిడ్డలఁగడుఁజల్లదనముదనర।మానసప్రియయొనఁగూర్చినానుపవమ్మ
మేలిమిగఁబుట్టినింటికి మెట్టినింటి।కతిభువనరూఢికీర్తిఁ దేవమ్మకొమ్మ!॥ 92

కం॥ అనుచుఁదగబుద్ధులుగఱపి।ననుభర్తన్ మ్రొక్కుచూఁతునవ్యప్రీతిన్
గనుఁగొనికౌఁగిటఁబొదవెను।గనుగొనలన్ సమ్మదాశ్రుకణములునిగుడన్॥ 93

తే॥ పోయిరమ్మనిపల్కి నా పువ్వుఁబోణి।యనుఁగుఁదల్లులచేతదీవనలు జెంది
సాధ్వులాశీర్వచనములసన్నుతింప।వరయుతంబుగన[రిగె నా సిరిముద]మున 94

మ॥ తరుణీశోభనగానచాతురికి నుద్యచ్చామరగ్రాహిణీ
కరకంజస్ఫుటరత్నకంకణఝణత్కారంబు తాళానుబం
ధరుచుల్ చూపఁ గళావతీ[కలితకాంతా]కీర్తనల్ వేత్రిణీ
వరకంఠాస్ఫుటిమించ నెక్కెరి ఖగస్వామిన్ వధూవల్లభుల్॥ 95

వ॥ ఇవ్విధంబున రథారోహణంబుచేఁ దద్గృహబహిర్ద్వారంబు నిర్గమించు నెడ
తే॥ చంద్రశాలాగ్రనిర్మలసరణిమించఁ।బద్మరాగారుణాంశుదీప్తంబులైన
చంద్రశాలాగ్రనిర్మలసరణిమించ।బద్మరాగారుణాంశుదీపములచాలు॥ 97

సీ॥ హర్మ్యాగ్రములఁజూడ నవశోభవతులకు జాలకావళిఁదావు చాలదయ్యెఁ
జిత్రవైఖరుల రాజిలుబాణవిద్యకు సౌరమార్గముపట్టు చాలదయ్యె
విపణివేదికల భావించుపౌరాళికిఁ జారుదృక్కులదీప్తి చాలదయ్యె
గడఁగితోఁదోపుల నడచుబల్ దొరలకు శశికాంతపదమిమ్మ చాలదయ్యె॥
గీ॥ నట్టిసందడి ఖేచరులగుటదివిజు।లెట్టకేలకుఁగడ తేరి రేఖ చెప్ప
నిందిరాకంధరాంగులకెసఁగు పెండ్లి।సంభ్రమంబెన్నఁదర మెవ్వాగ్జానికైన॥ 98

సీ॥ తనరాజమానదృష్టిని రాజమానమై యొసఁగువాఁడు వరంబు లొసఁగువాఁడు
తనసన్నిధానంబు జనసన్నిధానమై తనరువాఁడు పురారి సనరువాఁడు
తనసారగుణములు ఘనసారగుణములై వలచువాఁ డఘములఁ దోలచువాఁడు
తనవరాఖ్యానంబు ధనవరాఖ్యానమై మెఱయువాఁడు శుభంబులరయువాఁడు
గీ॥ దివ్యమణిసానుశిఖరాగ్రదీవ్యమాన।విద్యుదనుబంధకంధరవిభవమమర
ఖగపతిస్కంధమునరమాకాంతతోడ।నర్థి వేంచేసె నాదినారాయణుండు। 99

ఉ॥ పాటలగంధులందముగ బంగరుకోలలుకేలఁబూని కో
లాటలు చిత్రవైఖరులనాడి చతుర్విధవాద్యముల్ దిశో
ద్ఘాటనలీల బోరుకలఁగన్ ఘనశోభనవైభవంబుతో
హాటకచేలుఁ డాత్మభవనాంగణవాటికిఁ జేరె బోరునన్॥ 100

కం॥ ద్విజయానముడిగి లీల। న్విజయానకరవము లెసఁగ నీరాజనముల్
గజయానలొసఁగ సిరిసిం। ధుజయానతకల్పవల్లితో నరుదేరన్॥ 101

వ॥ ఇట్లత్యంత వైభవంబున నభ్యంతర మందిరంబునకరిగి యిష్టదేవతా ప్రార్థనంబులు గావించుచు 102

మ॥ సతులర్థింపగృహప్రవేశవిధు లుత్సాహంబుతోడన్ యథో
చితభద్రంబులుగా నొనర్చి హరి లక్ష్మియుక్తుఁడై హేమని
ర్మితచిత్రాంబరరత్నభూషణతతుల్ బృందారకశ్రేణి కం
చితమోదంబునని చ్చె నాత్మనతులం జేరన్నిరూపించినన్॥ 103

కం॥ శ్రీరాణింపగలక్ష్మీ। నారాయణపరిణయాభినవభవ్యకథా
పారాయణములఁ జొక్కుచు। పౌరులునిజసదనమునకుఁ జనుటయునంతన్ 104

తే॥ సిరులుదళుకొత్తనవ్వధూవరులు ప్రేమ। గోరగింపంగఁ బొత్తులనారగించి
విమలమృగనాభిగంధోదకముల వార్చి। రుచిరకర్పూరతాంబూలరుచులఁదనరి 105

సీ॥ భూరిజాతవినోదపారిజాతామోద పారిజాతవనాళిపరఁగుచోట
సూనభారవికాసమాన భావుకవాసమాన భోగులకేళిపులయుచోటఁ
గంజరాగవిహారపంజరావిత కీరపుంజరాగరసోక్తిఁ బొసఁగుచోటఁ
గైరవాయుధజీవసార శాక్యారావతారవాస్ఫృతము లింపరయుచోట॥

గీ॥ మెఱయఁగర్పూరమణిదీపసురభిధూప। కుసుమశయ్యాకలాపసంకుమదలేప
చిత్రితాత్మీయరూపవైచిత్రిసంద। మందిరపిమించుకేళికామందిరమున। 106

చం॥ పగడపుఁగోళ్ళ కుందనపుఁబట్టెలు కళ్కులసేతి పెట్టియం
చగరులపాన్పు ముత్తియఁపుజాళిరుమాళము కెంపుజీనువా
సొగసులమేలుకట్టు కడుసొంపువహింపఁగనింపుపెంపు సం
పగివిరితావిదోమతెరసంచము పై హరినిండువేడుకన్॥ 107

కం॥ వసియించునంతనుచితా। వసరము భావించి ప్రియవనితలు లలిశా
టిసరుహానివాసలీలా। వసులత పడకింటికరుగ వలయుననుచున్॥ 108

వ॥ అభినవాలంకారవిభవంబుల నయ్యంబుజాలయఁ గైసేసి విలాసవతులు సముచిత చాతురినిట్లనిరి 109

సీ॥ "పద్మాప్తతేజునిపదపంకజాత గేహాళినవయాళిరాయంచబోద!
ప్రకటించి కపటనాటకసూత్రధారిచే నటనంబుగాంచు సూత్రంపుబొమ్మ!
జలదవర్ణుని యురస్స్థలపంజరమ్మునఁ గుల్కుముద్దులు చిల్కఁబల్కుచిల్క!
నంగజగురునిచింతాలవాలమున నుత్కలికలవాసించు కనకలతిక!॥

గీ॥ అంఘ్రిసేవకుఁజేరిహస్తావలంబ।సంభ్రమముఁగాంచియాశేషసౌఖ్యమంద
నంతరంగంబునలరించిప్రాణవిభుని।గలయుతఱివచ్చెఁబదవమ్మకలికిబొమ్మ" 110

తే॥ అనుచుఁజేపట్టియనుఁగుఁదొయ్యలులుదివియ।నిగుడుముందరసిగ్గుచేమగుడనిగుడు
మానవతియిట్లుడోలాయమానలీల।నంగజునితూఁగుటుయ్యెలయనఁగఁదనరి॥ 111

సీ॥ తెలివలుపొదివితోడ్తెరఁదారావృత తరుణేందురేఖ చందముననడుచు
మణిమయస్తంభంబుమాటుగాఁ గుసుమాస్త్రికమ్మసూత్రపుబొమ్మకరణినిల్చుఁ
దెరమఱుంగునఁజేరి శరధరాంతర సమాహితతటిల్లతరీతి నెసఁగిమసలు
సముఖంబునకుఁదార్ప సఖులదాపునఁ బద్మినీలోలకలహంస లీలఁబొల్చు॥

గీ॥ ధవునిహస్తాంబుజమునహస్తంబుఁజొనుపఁ।గల్పశాఖాంతసమలతాగరిమనపురు
భర్తనీరీతిఁదనుఁగూర్పఁబద్మగేహ।సాత్త్వికానందమువహించుసంభ్రమించు॥ 112

వ॥ తదనంతరంబ 113

కం॥ పనివడితొయ్యలులొక్కొక।పనిసెపమునజరగునంతఁబద్మాలయనొ
య్యననంకపాళిలోన।య్యనఘుఁడనిర్వాచ్యతత్సుఖాంబుధిఁదేల్చెన్॥ 114

సీ॥ భూరిప్రభాకర పుష్టిగాంచినవాట వలుదజక్కవలంచుఁ దలఁపఁదగదె
మకరాభిరూప్యసం పదవహించినవాట స్మరనిధానములంచు నరయఁదగదె
శృంగారరససము జ్జృంభితంబులుగాన నిమ్మపండ్లనుచు వర్ణింపఁదగదె
యలపయోధరముల ఖ్యాతినొందినవాటఁ బూర్ణకుంభములంచుఁ బొగడఁదగదె

గీ॥ యనుచునుతిసేయుసెపమునవనితకుచము లంటితివురుచుఁబైటకొంగమరఁగూర్చు
హారములుగోరఁదీర్చు నెయ్యంబుదార్చు సరసచాతురిఁగందర్పజనకుఁడపుడు

శా॥ చింతాస్రగ్గ్రహముక్ సుదర్శనగతిన్ ఛేదించెవేపద్మినీ
కాంతోచ్చైస్తనకుంభముల్ దడవి యుత్కంఠందదుజ్జృంభిత

స్వాంతంబొప్పఁ దనూత్నవానుభవ దీక్షుంజొక్కఁగాఁజేసె నే
కాంతర్వ్యాహ్యారుచిం గజేంద్రవరదుం డానందసంధాయియై॥ 117

తే॥ ఇనకరస్పర్శమై నన్ను కొనహిమాభ గుంతనముబాళియుపొ్వంగెఁ గొమ్మకుచము
లినకరస్పర్శమై నన్ను కొనహిమాభ గుంరనముబాళియుపొ్వంగెఁ గోకరుచులు॥

మ॥ సమరీతిన్ సముఖోత్తమాశ్రయ విలక్ష్యంబైన నేత్రప్రసా
రము లోజం బదపాళిఁజేర సగుణవ్రాతంబుచేఁ దాను నే
త్రమునన్ మించుట మధ్యమాశ్రయ మయుక్తంబంచు వర్జించెనాఁ
దమిఁవ్రీడాసతి నీవి వీడసడలెం దచ్చేల మిచ్చాభరతిన్॥ 118

చ॥ తడవిన నూరకుం డెడివిధం బనుకూలతఁదెల్ప నీవిదా
సడలుట క్రీడనన్ సెలవొసంగుటగా రసికాగ్రగణ్యుఁడై
కడఁకమెయిన్ నటారబిగి కాఁగిటఁజేర్చి వినూత్నసంగతిన్
గడుఁదనియించెఁ బంచశరుఁగాంచినజాణ కళాప్రవీణతన్॥ 119.

క॥ ఈలీలశౌరి నూతన కేళిం దేలించి కోరకితరతిపద్యన్
లాలించి క్రమక్రమమున బాలామణి యగునవోఢఁ బ్రౌఢంజేసెన్॥ 120.

మ॥ అనుభావ్యప్రతిభికూజితం బమితవాగాసక్త మాహామోహమో
హన మాసూత్యతనఖాగ్ర మాహతధృతివ్యాహార మంచత్ప్రబం
ధనిరూషం బతి తారకావలనహృద్యం బద్భుతవ్యాపివ
ర్ణనమై యొప్పె రతోత్సవంబపుడు వీణావాదనప్రక్రియన్॥ 121.

సీ॥ ద్వంద్వవాసనల నిత్యప్రీతఁజేసి యద్వంద్వవాసన నిరర్థకమొనర్చె
రుచిరాధరామృత రుచులచేనొక్కించి యమృతానుభవ మపవాచ్యమనిపించెఁ
గళలరేఁ బగలెఱుంగకయుండఁగలసి రేఁబగటిమాపులఁ జిరప్రతిభనించెఁ
గల్పితపృదులాంక తల్పసౌఖ్యముగూర్చి ఫణితల్పమువిలక్ష్య పదముఁజేసె

గీ॥ విశ్వమయమూర్తియగు నాదివిష్ణువునకు సారసరసాతిమాధురి చాకసేయు
సారసరసాతిమాధురి సంఘటించె (సర్వశక్తులకేవి యసాధ్యముగును) ॥ 122

క॥ భావజనీరహమోత్సవ భావజనీరాతిరేక భరమునటులన్
దావియుఁ దామరయుంబలె దేవియు దేవరయుఁగలసి దినదినమహములన్॥ 123

సీ॥ అంభోజసంభవాండాయతస్థలమున నవ్యమాయావగుంఠనముఁబన్ని
సంచితాజ్ఞానక జలధూమరుచిఁబోల్చి విజ్ఞానదీపికా వితతిఁగూర్చి
స్ఫుటశుభాశుభకర్మ సూత్రసంవలిత జీవులవిచిత్ర ప్రతిమలనొనర్చి
నానాగమప్రవీణ పురాణతతినైజ కీర్తికథా ప్రసంగికులఁజేసి
గీ॥ ప్రకృతిపురుషస్వరూప విభ్రాజితప్రపంచమునబొమ్మలాట లాడించుకొనుచుఁ
బ్రౌఢిఁగ్రీడించె రాజదంపతులు వేడ్క ననుపమానయథేచ్ఛా విహారములను॥ 124.

క॥ శ్రీలక్ష్మీ నారాయణ లీలావైవాహికా కలితకథధరణీ
పాలమణి కిటులమునియు ద్వేలగతి సవిస్తరముగఁ దెల్పుచుఁబల్కెన్॥ 125.

సీ॥ విద్యానవోద్యాన పద్యానటస్ఫూర్తి మందారసుందారవిందకీర్తి
శ్రీకారరాకార తాకారసుషమాస్య శుద్ధాంతసిద్ధాంత శుకవయస్య
ప్రాలంబనాలంబ రోలంబకులవేణి వీణాంకశోణాంక విమలపాణి
ధీనాయసూనాయ మానాయగుణపాత్ర కంజాతసంజాత ఘనకళత్ర
గీ॥ భారతీదేవిచాతుర్య భారతీష్ట సరసులకునీరమావిలాస రసకావ్య
రచనభావింప మధురవాగ్రచనవచన మహిమనిష్ఠలఁజేయ ధీమహిమవెలయ 126.

వ॥ అని మఱియును, 127.

సీ॥ రాజీవరాజీవ రాజీవతేజంబు మారోపమాగోప మంజులేఖ
సంతానసంతాన సంతానభాగ్యంబు బలహారిబలహారి పటువిభవము
వామాంగవామాంగ వామాంగసంపద తారాశతారాశ గౌరకీర్తి
కాండప్రకాండప్రకాండప్రభుగుణాప్తి శృంగారశృంగార ధృత (నిరుక్తి)
గీ॥ శ్రీవిలాసినియొసఁగు లక్ష్మీవిలాసఁజతురగతిఁబఠియించెడి చతురులకును
శుభకళావృత్తితోఁబురా శుభకలాప తారకాయతినాచంద్ర తారకముగ॥ 128.

## గద్య.

ఇది శ్రీమద్వేంకటరమణ కరుణాకటాక్ష సంప్రాప్త
సారస్వత వైభవాక్కయామాత్య తనూభవ
రసికజనహృదయంగమ సంగీతసాహిత్య
ధౌరంధర్య రాయసము వెంకట
మంత్రివర్య ప్రణీతంబైన
లక్ష్మీవిలాసంబునందుఁ
బంచమాశ్వాసము
సంపూర్ణము.

"మేము వేదాధ్యయనము చేసెదము, మీరు చేయవలదు, మీరు శిల్పాదికము నే అభ్యసింపుఁడు, వీరు చిత్రలేఖనాదికము మాత్రము సలుపవలయును" అని పలికి ఇతర జాతుల నియమించుటకు బ్రాహ్మణులకేమి యధికారమున్నది? వారలనిన నంగీకరించువారెవరు? మనుష్యమాత్రుని వచనమును జనులందఱు పాటింతురా? ఆయాకృత్యముల యందు అందఱేకగ్రీవముగఁ బరమేశ్వరుని యాజ్ఞయైన శిరసావహించెదరుకాని మనుష్యమాత్రుఁడగు బ్రాహ్మణునివచనముచేతనే యెవ్వఁడు బద్ధుఁడగును? కనుక బ్రాహ్మణుఁడధ్యయనాదికము చేయవలయుననియు, క్షత్రియుఁడీకృత్యము సలుపవలయుననియు, వైశ్యుఁడీకార్యమాచరింప వలయుననియు, శూద్రుఁడీపని యొనర్పవలయుననియుఁ బరమేశ్వరుఁ డాజ్ఞాపించినందువలననే ఇటుల నొనర్చుచున్నారుగాని బ్రాహ్మణులచేత వచింపఁబడికాదు. పరమేశ్వరుని ఆజ్ఞయనఁగా వేదము, ధర్మశాస్త్రములై యున్నది. ఇందులకుఁ బ్రమాణము భగవద్గీతలు.

శ్రుతిస్మృతీమమైవాజ్ఞే యస్తే ఉల్లంఘ్యవర్తతే।
ఆజ్ఞాచ్ఛేదీమహాద్రోహి సవధ్యో నాత్రసంశయః॥

ఇటుల భగవద్గీతలయందు వచింపఁబడియుండుటచేత ఆయాజాతులకు నాయాధర్మంబులఁ బరమేశ్వరుఁడు వేదశాస్త్రంబులను నాజ్ఞలచేత నియమించియున్నాఁడుగాని బ్రాహ్మణులేమియుఁ గల్పింపలేదు. ఈవృత్తులేయేజాతులకెట్లు విధింపఁబడినదియు, ఏయే గ్రంథంబులయందు నిర్ణయింపఁ బడినదియు, జాతులు, వృత్తులు, అనుశీర్షికముగల యొక ప్రబంధమును మాపత్రికయందు ముద్రింపఁ దలఁచియున్నాము. అందుప్రమాణవచనములుదహరించుచు విస్తారముగా పైవిషయముల విమర్శింపదలఁచినారము. అందువలన నిచ్చట ఆవిషయము సంక్షేపముగనే విచారించితిమి. ఈపైనఁజెప్పిన విషయములన్నియు విమర్శింపగా ప్రాచీనబ్రాహ్మణులు ఇతరజాతుల కపకారమేమియుఁ జేయలేదనియు, శక్తికొలఁది ఇతరజాతులకుఁ బ్రోత్సాహమిచ్చి సహాయముచేసిరనియు, వనసందఱు మంగీకరింపకతప్పదు. ఇది ప్రాచీనుల విషయము.

ఇఁక ప్రకృతకాలపు బ్రాహ్మణులను గూర్చి వ్రాయఁదలఁచినారము–

క్రమక్రమముగ సనాతనధర్మములతోఁకూరమున కాలవాలమును బట్టుకొమ్మయునగు కృతత్రేతాద్వాపరయుగంబులు గడచి సనాతనధర్మోన్మూలనమునందుబద్ధకంకణమగు కలియుగము యొక్క ప్రారంభమునఁ గొలఁదికాలములోననే సనాతన ధర్మ

పోషకులగు క్షత్రియ భూపతులు క్షీణించిరి. తరువాత కవాటములేని గృహంబునందు శునకము ప్రవేశించు విధమున అలెగ్జాండరు మొదలగు ఖండాంతరవాసులయిన మ్లేచ్ఛ భూపతులు భరతఖండమును ఆక్రమించి తమకుఁదోడుగాఁ గలికాలబలమునుబొందిన వారలయి అపుడు భరతఖండమును పరిపాలించు సామాన్యభూపతులఁ బరాభవింపఁ జేసి, దేవాలయంబులఁ గూలఁద్రోసి, విగ్రహంబుల వ్రయ్యలుచేసి, ధనంబులఁగొల్లపెట్టి గృహంబుల నగ్నిహోత్రుని కాహుతిచేసి యంతటితోఁ దనివితీరక మతగ్రంథంబులగు వేదంబులను, ధర్మశాస్త్రంబులను, పురాణంబుల, నితిహాసంబుల, నీతిశాస్త్రంబుల, తంత్రంబులఁ గాల్చివైచితమమతమే ప్రపంచమునందంతయు వ్యాపింపఁజేయవలయునని తలంపుకొని భయంకరములగు కత్తులనొరలుదీసి జళిపించుచుఁ దమను తమంగీకరింపని వారలశిరంబుల ఖడ్గంబున ఛేదించుచు, పుత్రుల సంహరించుచు, స్త్రీలఁ బరాభవించుచు, తమమతవ్యాపకము చేయఁదలఁపడుచుండ నప్పటిసనాతన ధర్మీయులకుఁ బ్రాణములు దక్కించుకొనుటయే అసిధారావలేపనమై యుండెను. ఇట్టిభయంకరములును, దురతిక్రమణీయములును అగు ఆపదలన్నియుఁగడచి మనకనులయెదుట ఇప్పటికిని, ప్రాచీనశాస్త్రములును, వేదములును, ధర్మశాస్త్రములును పురాణములును, క్షత్రియాదిసకలజాతుల కుపయోగించు దండనీత్యాదిగ్రంథములు, కృషిశాస్త్రంబును, శస్త్రశాస్త్రమును, శిల్పశాస్త్రము, నర్తనశాస్త్రము, వాస్తుశాస్త్రము మొదలగు సకలశాస్త్రంబులును నేడుఁ గనంబడుచున్నవిగదా. ఓనవ్యసోదరులారా? ఈశాస్త్రములన్నియు దురతిక్రమణీయములగు నైయాపదలన్నియు గడచి మనకనులయెదుట గనంబడుట ఇప్పటికాలపు క్షత్రియుల ప్రభావముచేతనా? లేక వైశ్యులమహిమచేతనా? లేక శూద్రులే యీశాస్త్రములన్నియు సంరక్షించిరా? ఇందులకుఁ దమరేమిబదులు చెప్పదలచినారు? తమరీవిషయమయి విచారించినను పైముగ్గురిలో నెవరివల్లనైనను ఈశాస్త్రములన్నియు సంరక్షింపఁబడియుండలేదు. అని మానవ్యసోదరు లందఱేకగ్రీవముగ నంగీకరింపక వీలులేదు. వైశాస్త్రములన్నియు ఇటుల మనకనులయెదుట గనంబడుట ఇప్పటికాలపు బ్రాహ్మణుల ప్రభావమేయని మానవ్యసోదరులు సహితమంగీకరింపక తప్పదు. ప్రాణములయినను సంరక్షించుకొనుటకు వీలులేని కష్టకాలములయందును సమస్తజాతులకు ఉపయోగించునట్టి శిల్పాది ప్రబంధములను అతికష్టముగఁ బఠించి వల్లించి ఇప్పటివఱకు దమకంఠస్థలములయందు దాచి మనలకు నొప్పగించియున్నారు. వారుస్వోపయోగార్థమయి సంరక్షించుకొనదలచియుండిరేని వేదంబులను ధర్మశాస్త్రంబులను మాత్రమే కాపాడుకొనియుందురు. వారట్టికష్టములకోర్చి సంరక్షించి మనకనులయెదుట నుంచఁబట్టియే ప్రాచీనులవైభవము మనము నెఱుంగుచున్నారము. ప్రత్యుపకారముకొరకయే పరుల కుపకారము

## బ్రాహ్మణులేముపకారముచేసిరి

చేయవలయునను తలంపుగల బ్రాహ్మణజాతియే లేనియెడల అలెగ్జాండరు మొదల వారిచేతఁ బాధచేయఁబడిన ఈభరతఖండము కేవలమజ్ఞానాంధకారసముద్రమున మునిగియే యుండును. యథార్థము విచారించఁగా ఈరీతిగ నున్నది. వీరిని దూషించువ వచనములన్నో జంఝూప్రభంజనతుల్యములు.

రానురాను నేటికీశతాబ్దమునందుఁగాలవశముచేత ఇప్పటిభరతవర్షీయులుహీనతినందియున్నారు. ఈహీనస్థితి కేవల మొకశూద్రజాతియే పొందియుండలేదు. బ్రాహణులు సహితము ఈశూద్రులతోపాటు హీనస్థితినందియున్నారు. వీరు పూర్వకాల నందుఁగల గొప్పదశను అనుభవించుచున్నయెడలఁ దామసుఖవంతులయి శూద్రులఁ డించుచున్నారని చెప్పవచ్చుచున్నారని చెప్పవచ్చును. ప్రాచీనబ్రాహ్మణులగు వసి అగస్త్య, కాశ్యపాదులను వీరినిఁ బోల్చిచూడుఁడు; అప్పుడు ఇప్పటి బ్రాహ్మణులు హితము భరతవర్షము అనుభవించుచున్న దురవస్థనే బాగుగ అనుభవించుచున్నార మనకునఁదగియుండును, కనుక మనభరతవర్షమున కపకారమేమియుఁ బ్రాచీనబ్ర హ్మణులు గాని ఇప్పటి బ్రాహ్మణులు గాని చేయలేదే. వీలయినశక్తికొలఁది సహాయమే చేసియున్నారే. ఇట్టిబ్రాహ్మణులు ఏమియుపకారముచేసిరి? అని మానవ్యసోదరుల నడగుచున్నాఁడను. ఈవిషయములన్నియు విచారించఁగాఁ బ్రాచీనకవీశ్వరునియొక్క శ్లోకముస్మరణపథమునకు వచ్చుచున్నది. ఆశ్లోకము నుదహరించి ఈవిషయము విరమించు చున్నాఁడను

శ్లో॥ ఉన్నతా నవనతౌ నిపాతయ।
న్నున్నతౌచ వినతాఁ యథాక్రమం।
కాలఏవ బలవా నయంపునః
కస్య కేన కిమువా విధీయతే॥

క్రమక్రమముగ గొప్పపదవిలో నుండువారిని క్రిందఁద్రోయుటకును, క్రిందివార నున్నతపదస్థుల నొనర్చుటకును గాలమే బలవత్తరమయియున్నది. ఆకాలసహాయముతే ఎవ్వఁడును ఎవనికిని నేమియుఁ జేయలేఁడు అని తాత్పర్యము. ఈవిషయము నింతటితో విరమించుచున్నాను.

ఏతద్వ్యాసపఠనముచే లోకమున బ్రాహ్మణులవలన నెంత యుపయోగమున్నది. స్వర్ణకారులవలన నెంత యుపయోగమున్నది. తేలుచున్నది. కావున మీరుచ్చరించుమాటల కొక్కొక్కదానికింతంత పూర్వపక్షమున్నది. న్యాయపథమునను న్నంతవఱకెవ్వరైన జవాబులు చెప్పగలరు గాని దానినతిక్రమించిన తర్వాత నెవ్వరు చెప్పగలరు? చిత్తూరుజిల్లాతీర్పని యచ్చొత్తింపఁబడియున్న తప్పుతడకలోని మార్గసహాయాచారి యవకతవక వాక్యముల విమర్శింపఁబూని యాతఁడన్యలోకగతుఁడగుట నవనాగరికులగు తత్కులస్థుల సంబోధించి వ్రాయుచుంటిని. అట్టివారిలో నడిగిన దానికి జవాబు లేకుండ నయిదు దినములు సాక్ష్యమిచ్చిన యంజనేయశాస్త్రిలే యగ్రేసరుఁడని యంగీకరింపక తప్పదుకదా. కాఁబట్టి నేను జేయు పూర్వపక్షముల కన్నింటికిని జవాబు చెప్పవలసిన భారమాయన యందేయున్నయది. అట్లెప్పుడో యాశాస్త్రిలవారు న్యాయవిముఖములగు వాక్యములఁ జెప్పవలసివచ్చునని ప్రథమము ప్రమాణముఁ జేయకయే తలాయించినవారును సమస్తదేశములయందలి తమకులజులు తమను విశ్వబ్రాహ్మణులని వ్రాయించుఁడని సెన్సెస్సుసూపర్నెంటుగారికి వహజరులిచ్చియుండ నాసంగతియే తమకుఁ దెలియదనిన వారును దమలోఁ దమకేని కొన్ని దినములనుంచి విశ్వబ్రాహ్మణులను వ్యవహారము లేక బ్రాహ్మణులను వాడుకయేయున్నదనినవారును ఇట్టివారు మార్గసహాయునిర్వాఁతల కేమి జవాబు చెప్పెదరు? శాస్త్రిలవారిదైనను మొత్తమునకుఁ ద్రోవయదియే కాని పత్రికావాదములో జవాబులు సవాబులెట్లుండునో చూతమని ఇంచుక యభిలాషవొడముచున్నయది. ఏదియెట్లున్నను నిప్పటికీవిమర్శమునుండి విరమించి ముందు సందర్భానుసారము ప్రవర్తించుటకు నిశ్చయించుచున్నవాఁడను.

జానపాటి పట్టాభిరామశాస్త్రి
అభినవసరస్వతీ, పత్రికాధిపతి.

అవధానారంభమునఁ గవీశ్వరులిట్లుగా నిష్టదేవతా ప్రార్థనం బొనరించిరి :—

" ఉ॥ శ్రీరమణీయు లౌ నృపులుచేరిరి సత్కవిరాజరాజులున్
చేరిరి పండితోత్తములుఁ జేరిరి సజ్జనులన్యులెందఱో
చేరిరి విఘ్నమిందొకటి చేరకయుండఁగఁజూచి నేటి గుం
టూరు శతావధానమున నొప్పుగఁ బ్రోవఁగదమ్మ శాంభవీ॥ "

ఈపద్యంబున "సజ్జను" తరువాత "లన్యులెందఱో" అని యిడకున్న మిగుల రసవంతముగనుండును.

14వ ప్రశ్నము- "గోలకొండ" "పూలదండ" "కొత్తకుండ" "మాలముండ" లను పదములువేసి రామాయణార్థము వచ్చునటులఁ నిష్టవృత్తమున జెప్పనగునని. అంతట నవధానియు నగ్రజుండగు శ్రీ సుబ్బరాయకవిగారు "ఓకపి..." అను గీతమును నుడువఁదొడంగిరి. పృచ్ఛకుఁడు నేను వృత్తమడిగితిఁగాని గీతము కాదనియె. కవీశ్వరులలో ననుజుండు గీతమును వృత్తమే యనిరి. పృచ్ఛకులలోనొకరగు మ. రా. రా. వు. రంగారావు పంతులుగారు గీతము వృత్తముకాదనియు వృత్తజాత్యుపజాతులు వేఱనియు వారికి నుడివిరి. అగ్రాసనాధిపతిగా రుపజాతులలో వృత్తములు లేవాయనియు మఱియుఁ బృచ్ఛకులుసమ వృత్తమో యసమవృత్తమో చెప్పరైరంచనిరి. అంతట రంగారావు పంతులుగారు గీతములకు నుపజాతి వృత్తములకు సంబంధము లేదనిరి. సరియేయని యొప్పికొని యవధాని యంతట వృత్తము చెప్పిరి.

15వ ప్రశ్న "రెండానాల్కలు &c." అనుదాని యర్థమూవృత్త మంజే విలక్షణముగం జెప్పవలయు ననిరి. అవధానిగారు "గండా మొండి &c." అని మొదలిడఁ బృచ్ఛకుఁడందుల కానందింపఁడయ్యె. మఱి యొకపృచ్ఛకుఁడాపద్యమును మరలవారివలన వినుటయేల మఱియొక ప్రశ్న నడిగిన బాగుండుననిరి.

16వ ప్రశ్న. విరోధికృదాశ్వయుజ శు ౯ ఆదివారము పూర్వాషాఢా మకరలగ్నమందు రెండవకంపెనిహాలులో శతావధానము జరిగెనని కందములోఁ జెప్పవలయునని-దీనికవధానిగారిట్లనిరి- ఈయర్థము

ను గందము:లో నవధానమందు మతెవరేని చెప్పినచోఁ దాము 8 పద్యములఁ జెప్పెదమంచు దానికొప్పికొనరైరి. పృచ్ఛకుఁడు లగ్నమును దీసివేసియైన చెప్పుఁడనియె. ఇట్లుండ శ్రీరాజానపాటి పట్టాభిరామశాస్త్రులవారద్దానిఁ గందంబునఁ బూరించి యగ్రాసనాధిపతికి రహస్యముగఁ బంపిరి. వారద్దానిచదువరైరి. అందుపైన వ్రాయుటకునవధానమునకు భేదమును మొదలగుసంగతులతోఁ గొన్ని యాశుపద్యంబుల "శోభన ప్రదనామపట్టాభిరామ" యనుమకుటంబిడి చెప్పిరి. "అవధానమందీవిషయముకష్టమే, నేనునవధానిని గనుకఁజెప్పుచున్నాను, అయిన హితులొకరిద్దాని వ్రాయమన్న వ్రాసితినని" పట్టాభిరామశాస్త్రులవారు నుడివిరి. దానికవధానిగారు "క్రిందనిప్పుంటించి పైననీళ్లుపోసినట్లు" న్నదనిరి. తరువాతనీప్రశ్నకు బదులు "లవంగమును" సీసములోఁజెప్పుఁడనిరి.

17 వ ప్రశ్నము దశావతారవర్ణనము మానినీవృత్తము. అవధానిగారు సీసములోఁజెప్పెదనని యిట్లుచేసిరి.

18 వ ప్రశ్నమునకు వచ్చుసరికిఁ బైనఁజెప్పినపిల్ల" జగడముసంభవించె. "చ॥ అటఁజనికాంచెభూమిసురు............ అనుపద్యము నిచ్చియచ్చతెనుఁగున దానియర్థము పద్యమునఁగూర్చునది ఇదిదుర్ఘట ప్రశ్నము. సందేహములేదు. కానఁబృచ్ఛకుఁడు మతొకప్రశ్నయియ సభ్యులచేఁ బ్రార్థింపఁబడియె. అందుపైన "సిరాబుడ్డీ—స్రగ్ధర" బయలువెడలెను.

19 వ ప్రశ్నమునిట్టిదేయగుటంజేసి మొదటి విషయమును దిరస్కరించి మతియొక విషయమీయుడంచు సభ్యులునుడివిరి మొదటివిషయము "క॥ కమలాకర కమలాకర। &c దీనినచ్చతెనుగున బెట్టుఁడంచు

20 వ ప్రశ్నము-,, దోమకాలు- లయవిభాతి,,- అధ్యక్షులు- లయవిభాతి సాధారణవృత్తము కాదుగాన నంగీకరింపమనిరి.

పైనుదహరించిన పట్టాభిరామశాస్త్రులగారి పద్యవిషయమయి జరిగినచర్చ 27, 28, ప్రశ్నలమధ్య చివరకు శాస్త్రులగారి పద్యము సగ్రాసనాధిపతిగారు వెలువడనీయరైరి.

30 వ ప్రశ్నము- సమస్య-॥ మంచాలక్ బిగియించె గూటముల కమ్మాబింది యక్ దేఁగదే॥- కొన్ని కారణములవలన నీసమస్య అప్పుడడుగఁదగినది కాదు. దీనికారణము ముందు తెలియఁగలదు.

31 ఈయది ॥ దిరిగిరి సత్పదంబెనసి తేజరిలెక్ విబుధాళికిక్కయై. ॥ ఈసమస్య నీయఁగాఁగవులాలోచించి యిదేమిమొదట బహువచనము తరువాత నేకవచనము నిదేటి సమస్యయంచుఁ బృచ్ఛకులగు రంగారావుపంతులగారి నడిగిరి. సారస్యమందే గలదంచుఁ బృచ్ఛకులు నుడివిరి.అంతట నగ్రాసనాధిపతి లేచి సమస్యలన నిట్టివిగావు పూర్తి చేసిన వెన్క నెద్దిసరసముగ నుండునో యదియ సమస్య యనిరి. పృచ్ఛకులియ్యదట్టిద యనిరి. అయిన నర్థము సెలవిండని యధ్యక్షులనిరి. నేనర్థము చెప్పిన నీకవులేలపూరించవలయు నంచును, వారు పూరించని చోఁదుదకర్థము చెప్పెదనంచు నేనట్టి సామర్థ్యము లేక యీయలేదనియుఁ బృచ్ఛకులనిరి.

36 లలితరసోప బృంహణములక్ ॥ అను చంద్రికా పరిణయములోని పద్యము నిచ్ఛియచ్చ తెనుఁగునఁజెప్పుమనిరి ఇది నిరాకరింపఁబడినమీఁదఁదత్సమ పదములతోఁ జెప్పుమనిరి.

38 వ ప్రశ్నము- శనగపల్లి రామస్వామి గుప్తగారడిగిరి- మత్తకోకిల- పరాజితుడై నరధికుని మనసు- అవధానిగారెత్తుగడ చేసినది. “ఏటికి వీనికి నాకులభించెను &c. “ఇంతలోమ. రా. రా. పా. సూర్యనారాయణరావుగారు మత్తకోకిలనడిగిరనిరి. పిమ్మట “ఏటికీకలహంబు &c.” అని నుడివిరి.

39 వ సంతర్తువు- గీర్వాణభాష-మందాక్రాంత-సంస్కృతము-వలనుకాదనిరి. పిమ్మట “లక్ష్మి” అచ్చ తెనుఁగు- ఉత్పలమాలలోఁ జెప్పుమనిరి.

40 ప్రశ్న- వేఁటకాండ్రు వేఁటకుక్కను వెంటఁ దీసికొనియడవికిఁ బోవుట- గ్రామ్యపదప్రయోగముండ వలయు. లయగ్రాహి. అవధానిగారు లయగ్రాహి వృత్తమడుగఁగూడదనిరి. అనంతరమున మత్తకోకిల వృత్తముఁ జెప్పుమనిరి.

అవధానిగారు "కుక్కనుసిగొల్పి - - -" అని చెప్పఁదొడంగఁ బృచ్ఛకులునే మత్తకోకిలఁ గోరితిననిరి.

పిమ్మట నవధాని మఱల "కుక్కలక్ . . ." అని మొదలిడఁ బృచ్ఛకులు తాము లయగ్రాహియే మొదలిడితిరిగాన దానినే చెప్పవచ్చుననె. అంతట లయగ్రాహి చెప్పంబడియె. ఈ విషయమందు గ్రామ్యపదములతోఁ జెప్పిన రసాభాసగా నుండునని కవీశ్వరులనిరి.

41 సమస్య. దీనికిఁ గొసరని యవధానిగారనిరి. ఇది పృచ్ఛకులు కాయ కొసరినట్లని యవధానిగారు శంకించిరి.

ఈ పద్యముల కన్నింటికిఁ బ్రథమపాదమగు వఱకు సాయంకాలము 4 గంటలు (నాలుగుగంటలు) ఆయె.

ఈ సమయంబున నొక పృచ్ఛకుండగ్రాసనాధిపతితో నిట్లనియె

ఈ పద్యములకు రెండవపాదములనుజులు చెప్పవలసినదని కోరిరి. అగ్రజులద్దానిఁ బురస్కరించికొని యా పృచ్ఛకుఁడు సులోచనము లుపయోగించువారు గాన వారింగూర్చి యొకఁడు జోడుండి చూడఁగల్గఁడాతనికి జోడు లేనిది కనఁబడదు. మఱియొకఁడు జోడు లేకయే చూడఁగలఁడాతనికి జోడున్న వలను పడదని యాశుధారం జెప్పిరి.

అవధానపద్యములఁ బూర్ణముగ వ్రాయువారిలో మ॥ రా॥ రా ఎ. లక్ష్మీనరసింహం పంతులుగా రవధానిగారిప్రక్క నెట్టిపెన్సలుతోను దాళఫలప్రమాణంబులగు నక్కరములతో మ. రా. రా పాటిబండ సూర్యనారాయణరావు పంతులుగారు నల్లపెన్‌సలుతో నవధానిగారి తమ్ములదెసను గూర్చుండిరి, మఱియు నచ్చటచ్చట మఱికొందఱును వ్రాయుచుండిరి.

ఒకప్రక్కను గుప్తగారు తమ సహజములగు హాస్యపు బల్కులచే సభ రంజింపఁజేయుచుండె.

పద్యంబుల రెండవ పాదంబులఁ జెప్పుసమయ మాసన్నమాయె. ఈయెడ ధారణాపటిమ యంతయెక్కువై కనుపడలేదు. 3 వ పద్యముయొక్క 2 వ పాదము చెప్పుచు నవధానిగారు దాహముకొఱకు (కాదు క్షీరమున కని తరువాతఁ దెలిసినది) యవనికమఱుఁగున

కరిగిరి. తోడన వారియనుజులును మ. రా. రా. పాటిబండ సూర్య నారాయణరావుగారును లోనికరిగిరి.

కొంచెము సేపటికి సోదరులిర్వురును సభలోనికిఁ దిరిగి వచ్చిరి అంతట నవధానిగారు. 11 పద్యములవఱకుఁ జక్కఁగఁ జెప్పిరి.

4 వ విషయమునడిగిన పృచ్ఛకుఁడు నట నాసమయంబున లే కున్నను గవిగారు సంశయింపక యద్దానిఁజెప్పిరి. మఱొక్కరు వ్రాసి కొనిరి.

12 వ పద్యము రెండవపాదము రమారమి 3 వంతులు చెప్పు తఱికి నవధానిగారికి దైవవశంబున సభ్యులకానందము మందముగా శిరోవేదనసంభవించె, ఆవిషయంబును సూర్యనారాయణరావు పంతు లుగారికి ననుజునికిఁదెల్పి యవధానిగారు కుర్చీపైఁ గూర్చుండి. కొంత తడవట్లే బాధపడుచున్నైనఁ బూర్తిగావింప నెంచిరి. వారికిఁ గొం చెము విశ్రమమీయఁదలంచి యనుజులు ముందుకునడచి విశదలా వధానము బాపట్లావధానములలోని పద్యములచేత నాశుధోరణివలన సభ్యులరంజింపఁ దొడంగిరి. ఇట్లుండ మ. రా. రా. రంగారావుగారు భ్రమరకమనోహరమగుటఁ బన్నమగును "అనువిజయవిలాసములోని పద్యమున కర్థము చెప్పిన సభవారికానందము కలుగునని యనఁగాఁ ద మ పద్యములు మాత్రమే చదివెదమని యనుజులు వారివారించిరి. మ రల శ్రీసుబ్బారాయావధాని గారును సూర్యనారాయణరావు గా రును ధూళిపాటి లక్ష్మీనారాయణగారును (లేఖకులలో నొకరు)మఱల లోనికి వెళ్ళిరి. పిమ్మటఁ గవీశ్వరులు మఱికొందరు దక్షిణపుఁ బంచాది లోనికి వెళ్ళిరి. అచ్చటఁగొంచెము గాలి కొట్టుచున్నందున నచ్చటఁ గుర్చీఁవేయించుకొని కవిగారు కొంచెము విశ్రమించిరి.

ఇంతలోన బాలకులు శాంతిదక్కి పోదలుచుండ సోదరులలో జిన్నవారు" అల్లరిసేయకుండ వినుఁడయ్యా మహాత్ములారా" అని యాశువుచెప్పి శాంతి పొసంగఁజేసిరి. అంతటఁదిరిగి యవధానిగారు రం గమునవచ్చి కూర్చుండిరి. అప్పుడెవరో వాషింగుటను నైటుమీఁద సీసము కావలయునని కోరఁగాఁ దమ్మునివారించి యన్నగారే యొక

సీసముం జెప్పి నాకాటునిమిషముల విశ్రాంతి యొసంగినచో వేయుప ద్యములనైనఁ జెప్పెదననిరి. కాని శిరోభారంబు నిర్భరమాయె." జబ్బి ది తొరసిల్లెనిట . . . అని వచించిరి.

ఆ సీసపద్యములోఁగొంత యిట వ్రాసెదను.

సీ,, ఱ సన్ననిలోపల సన్నమై తనరారుగ్లాసుబైట్టిగ సౌఖ్యంబునించె।

... ... ... ... ... డిటో

డిటో ... ... ... ... ఇంతలో నవధాని గారికి శిరోభారంబు తగ్గదాయె సభికులకందఱకు వారి శ్రమఁజూచి నాటిరేయి మఱింత శ్రమపెట్టఁజనదనియు మెదడుతోఁ గూడినపని గనుక నింకను శ్రమచేయునెడల ముప్పుసంభవింప వచ్చుననితలంచి యెటులనైన నాటిరాతిరే యవధానము పూర్తి చేయవలయునని సర్వ ధాజతనము సేయుచున్నవారిని వారించి సభచాలించి తమతమని వేశ నంబుల కరిగిరి. ఇప్పటికి సాయంకాలము 6 గంటలయినది. పాపమూ నాటిరేయి తలనొప్పిచాల బాధపెట్టినదఁట.

తుదకు లవంగపుఁ గలికము వేసి కొనుటవలన నాఁడుసౌఖ్య మందితినని మఱునటిదినము లవంగ ప్రభావమును వర్ణించు నవసర మునఁ గవీశ్వరులు సెప్పిరి.

ఇంక రెండవనాటి చరితను గ్లుప్తముగ వ్రాసెద నేటిదినము మ. రా. రా. వం। కృష్ణమాచార్యుల వారాధిపత్యమువహించిరి.(2-10-11) సభ యొంటిగంటకుఁ బ్రారంభమాయె. నాఁడును మొదటినాటికంటె బహిమంది కెక్కువగ నేర్పఱచి వారికిటు లవధానము చేయఁబూనిరి.

43 పాదరక్షలు— లయగ్రాహి (ఇచట"మరలలయగ్రాహియే" యంచుఁగవులన సభికులుగొందఱదియకావలెననిరి) ఈవర్ణనముతోఁ ఖ్యా నుట మొదలు స్వభావోక్తిగవర్ణించిరి.

50 అష్టావధానుల లక్షణము కందమునఁజెప్పుడనవధానిగారిది పనికిరాదనిరి. అంత "వ్యాఘ్రుంపుం" అను సమస్యనీయనదియుఁగూ డదనిరి అంతఁ గోతిసుగణముసీసమందుఁ జెప్పుడనిరి.

51 శ్లో॥ తన్నచిత్రమవనీపతే స్తతః। చంద్రహాసపతనంచకారయ

త్। పోషి తేషువనమధ్యచర్యయా। పుండరీకనివహేషుమీలనం॥ దీనికి తెలుఁగుగీతము చెప్పట.

ఈక్రొత్తవిషయములు 10 యు నయినపిమ్మట మ. రా. రా. ఏకామ్రామయ్య పంతులుగారు "నరే యింకనిన్నటి 12వ పద్యము నెత్తికొనుం" డనిరి. నేఁటియవధానంబునఁ బృచ్ఛకులు కొందఱుక్రొత్తవారగుటంచేసి నేఁడు వారల లెక్కపెట్టి చూచికొనియెదనని యవధానిగారన సభికులు గొందఱందున కంగీకరింపరైరి. అంతఁ గొందఱు పృచ్ఛకులు "వరుసగాఁగాక యెక్కడ మేమడిగిన నక్కడ చెప్పుదురా" యన నట్టి నీమముతాము పెట్టుకొనమనియు వరుసగానే చెప్పుదుమనియు నవధానిగారనిరి. ప్రసిడెంటుగారు "మీరట్టినిమము పెట్టుకొననిచోఁ బృచ్ఛకు లిష్టానుసారము నడుగవీలుండదనిరి.

లేఖకులగు మ. రా. రా. ఏ. లక్ష్మీనరసింహం పంతులుగారు పా. సూర్యనారాయణరావు పంతులుగారు నిన్నటవలెనే కూర్చుండిరి.

46. పద్యము—నిప్పు నీటఁ బుట్టియు నీటిచేతనే నిప్పాఱిపోవుచున్నది ఇట్టి యుపమానముల మఱిమూటినుంచి చెప్పుమనిరి. ఆలోచించి మొదటి పాదమందు నిప్పు విషయమునుంచి తక్కిన మూఁడును మీరే చెప్పుదురంటుఁ బృచ్ఛకులడుగఁ బడిరిగాని వారందుల కంగీకరింపలేదు.

51. ల్లో శ్లోకములో నిపదములే వేఁయగూడదని పృచ్ఛకులనిరిగాని యిది యవధానిగారిచే నంగీకరింపఁబడలేదు.

అన్నిటికిని రెండుపాదములు చెప్పినతరువాత మ. రా. రా. విం. భావనాచార్యులవారు మిగిలిన రెండు పాదములు నొక్కసారిగఁ జెప్పిన బాగుండునని యన నవధాని గారందుల కిష్టపడరైరి నాల్గవ పాదము చెప్పువేళ నాల్గవ పాదము వరుసగఁ జెప్పుటయు వెంటనే యీపద్యమెల్లఁ జదువుటయుఁ దటస్థించినది. అట్లు 21 పద్యములగువఱకుఁ జాలప్రొద్దుపోయె అందువలన మిగిలిన పద్యములఁ జదువఁబనిలేదని సభవారనిరి. ఎట్లయిననేమి రాత్రి 11-30 గంటలకవధానము ముగిసెను పిమ్మట స్తుతిపద్యములు నగ్రాసనాధిపతి యుపన్యాసమగువఱకు రాత్రి 12గంటలాయె అంతట సభికులిండ్లకేగిరి కానఁబంచాశదవధానమునకు 16½

గంటలు పట్టినది.

ఈసంగతి నొకటి గమనింపవలయు ప్రతిపద్యముయొక్క 1వ పాదము చెప్పకముందా యాపద్యప్రథమపాదము రెండు మూడు మారులలో 3వ పాదము చెప్పునెడ మొదటి రెండుపాదములు రెండు మూడు మారులలో నాల్గవ పాదము చెప్పుతఱి మొదటిమూడుపాదములు రెండు మూడు మారులలో నవధానిగారు చదువుచు వచ్చి కావలసిన పాదముల వేయుచుండిరి. ఇట్లుండ మ. రా. రాఁ కొం. వెంకటప్పయ్య పంతులుగా రవధాని గారితో పదే పదే మీరు ముందటినుండి పద్యము చదువుట యేల యేపాదము చెప్పవలయునో దానినిమాత్రము చెప్పుఁడు కాలము చాల నగుచున్నదనిరి. అంతట నవధానిగారు వెలుపలికిఁ జదునక తమలోఁదామె చదువు కొనుచు వచ్చిరి. వెంకటప్పయ్య పంతులు గారద్దానిఁ జూచి లోపలఁ జదివిన వెలుపలికిఁ జదివిన నొకటే వెలుపలికే చదువుడంచనిరి.

31వ. సమస్యఁ బూరించి యవధానిగారు రంగరావు పంతులుగారికి వినిపింప వారద్దాని కాహ్లాదింప కశ్లేషానుప్రాణితమైన సమస్యకు సార్థక్యము కల్పింపరైతిరంచు వారవధాని గారికనిరి.

36వ. ప్రశ్న ఇది శ్లేషతో నిండిన పద్యము. దీనికిఁ జెప్పిన పద్యము మాతృకలోని రసమును వెలిపుచ్చలేదు!

శతావధాన పద్యముల విషయమై విమర్శ ముందు రాఁగలదు.

అవధాన సమయంబున నేవేసియుఁగొన్ని పద్యములు చదువుఁడంచు రంగరావు పంతులు. గారి నగ్రాసనాధిపతి వారివారించిరి.

శతావధానులనుట కొకసారియైన సంపూర్ణ శతావధానము చేసినఁగాని యొప్పదు. సభానిర్ణేతలట్టి యవధానము చేయించుటకయి కొనక యెప్పుడో ముందు చేయింతుమనిరిఁ కానిముందైన నీకవీశ్వరులవలన నిర్ణాయకులట్టిదానిఁ జేయించి వారిబిరుదమునకు సార్థక్యము కల్పింతురుగాక.

18-19-11,
గుంటూరు. } నాళ్లచెర్వు రంగారావు

మిత్రులారా!

ఈమూఁడవసంపుటము క్రిందికో మీఁదికో యెట్లో పూర్తిచేయఁగలిగితిని
ఈపత్రికలోఁ బ్రారంభింపఁబడిన గ్రంథములన్నియు నెట్లో ముగించితినిగా
ని యొకవీరభాగవతముమాత్రము 6 ఆశ్వాసములగ్రంథమై యతిస్తృత
మగుటం జేసి సమాప్తముఁ జేయఁజాలనైతిని. 4 వ సంపుటము జనవరినుం
డియే ప్రారంభించుచుఁ గ్రొత్తగ్రంథముల నంతగాఁదీసికొనక వీరభాగ
వతము సంపుటాంతమునకుఁ దప్పక సాంతముఁ జేయుదును, స్వర్ణకారుల
పైఁ దేఁబడిన దావా 4 మాసములనుండి విమర్శింపఁబడిపడి హీరింగుతోఁ
గూడఁబూర్తియైనది. పైసంగతిభగవదధీనము. "నాపత్రికకుఁ దగుప్రోత్సా
హమిచ్చిపోషించుచున్న సజ్జనులందఱును యథాప్రకారము సానుగ్ర
హులై పత్రికాస్వీకారముఁ జేయుచుండుటకుఁ బ్రార్థించుచున్నవాఁడను

## శ్రీ మల్లేశ్వర స్వామినే నమః

"నావిష్ణుః పృథివీపతేః" అనునార్యోక్తినాభగవదంశ సంభూతులగు
శ్రీపంచమ జార్జి, చక్రవర్తిగారు భార్యాసహితులై ప్రాచీన పట్టా సిం
హాసనమునందు మూర్ధాభిషిక్తులై నందున మాకుఁగలిగిన సంతోష
ము నీపట్టణమునను త్సవాదులు చేయుటయే కాకుండ మానుషూహా
లనుబట్టి హిందూదేవాలయములలో నొకటగు గుంటూరు రామ
చంద్రపురాగ్రహారములో వేంచేసియుండెడి శ్రీభ్రమరాంబాసహిత
మల్లేశ్వర స్వామివారి ఆలయములో అభిషేకములు, పూజలు, వేదపా
రాయణ, నృత్యగీతవాద్య, దీపారాధనాది వుత్సవములు ది 12-12-11
తేదీన జరిగించుటయయినది. శ్రీచక్రవర్తిగారికి శ్రీమేరిరాణిగారికిని ఆ
యు రారోగ్యైశ్వర్యాభివృద్ధికొరకును నెల్లప్పుడు ప్రజలను బిడ్డలవ
లెగరుణతో న్యాయముగాబరిపాలించి శాశ్వత కీర్తినిపొందుటకు నా
భగవంతుఁడు తోడ్పడుఁగాక.

పన్నాల బుచ్చిరామయ్య
దేవస్థానపు ధర్మకర్త